సంపుటం 11 సంచిక 112

రిజిస్టర్ హెచ్.నెం 45 స్థాపితం1925

గోలకొండపత్రిక

6-- 5--58 హైదరాబాదు మంగళవారం

సంపాదకుడు: ఎస్.నరోత్తమరెడ్డి ఎం. ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

100653

మైసూర్ కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలన

న్యూఢిల్లీ, మే 5 మైసూర్ కాంగ్రెసు వ్యవహారాల్ని పరిశీలించి రాష్ట్ర కాంగ్రెసు శాసనసభా పార్టీలోని ఉభయ వర్గాలమధ్య సమన్వయ సాధనకు ప్రయత్నించే నిమిత్తం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ ప్రభావ కార్యదర్శి శ్రీమన్నారాయణను నియోగించారు శ్రీమన్నారాయణ నేటిరాత్రి పాండిచెరికి బయలుదేరారు ఆయన మే 7వ తెంగుళూరువెళ్ళి రెండు రోజులుండి నిజలింగప్ప మంత్రివర్గంపై "అసంతృప్తి వాదులు" చేసిన ఆరోపణల్ని పరిశీలిస్తారు ఆయన రెండు పక్షాల బలాబలాల్నికూడ తెలుసుకొంటారు. ముందుగా ఈ పనికి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రిని నియమించగా ఆయన పనుల ఒత్తిడివలన వెళ్ళలేకపోయారు

వరకట్న నిషేధంపై అధికార బిల్లు

న్యూఢిల్లీ మే 5 వరకట్న విధానాన్ని నిషేధించే బిల్లును ప్రభుత్వమే పార్లమెంటులో ప్రతిపాదిస్తుందని న్యాయశాఖా మంత్రి శ్రీ ఎ కె సేన్ భారత మహిళల జాతీయ ఫెడరేషన్ ప్రతినిధి వర్గానికి చెప్పారు శ్రీ రేణుచక్రవర్తి, ఎం పి నాయకత్వంలో కొందరు స్త్రీలు పార్లమెంటు ఎదుటవద్దకువచ్చి యిప్పుడు పార్లమెంటు ముందున్న వరకట్న నిషేధ అనధికార బిల్లును ప్రభుత్వం బలపరచాలనీ, లేక అధికారికంగా బిల్లును ప్రతిపాదించాలనీ కోరుతూ 15000 మంది స్త్రీలు సంతకాలుచేసిన మెమోరాండంను సమర్పించారు ఆంధ్ర, బీహార్ శాసనసభలు వరకట్నాన్ని నిషేధిస్తూ శాసనాలు చేసినవి వరకట్నం నిషేధించబడనిదే హిందూ కోడ్ బిల్లు సంపూర్ణంకాదని ఆ మెమోరాండం పేర్కొన్నది

నెహ్రూ ప్రకటనదృష్ట్యా కాంగ్రెసును సంస్కరించడం అవసరం

వర్కింగ్ కమిటీ సమావేశంలో పలువురి సభ్యుల సూచన

మే10నుండి 3రోజులపాటుజరిగే ఎ. ఐ. సి. సి. సమావేశంలో కాంగ్రెస్ పునర్నిర్మాణానికి అనేక ప్రతిపాదనల పరిశీలన

క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించరాదని నిర్ణయం

న్యూఢిల్లీ, మే 5

కాంగ్రెసు వాదులలో పదవీ వ్యామోహం పెరిగి అధికారం కొరకు ఒకరితో నొకరు పోటీపడుతున్నారని యిటీవల ప్రధాని నెహ్రూ చేసిన బహిరంగవిమర్శ దృష్ట్యా కాంగ్రెసు పార్టీని సంస్కరించి విప్లవాత్మకంగా పునర్నిర్మించవలసిన ఆవశ్యకతను నేడిక్కడ ఐదు గంటలపాటు సమావేశమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పలువురు సభ్యులు పేర్కొన్నారు.

కాంగ్రెసును సంస్కరించి, పునీతం చేయడానికి, అందలి అవాంఛనీయమైన శక్తుల్ని బహిష్కరించడానికి అనేక ప్రతిపాదనల్ని కమిటీ పరిశీలించినట్లు తెలుస్తున్నది –

మే 10వ తేదీనుండి ఎ. ఐ సి సి సభ్యులు యిక్కడ జరపనున్న మూడు రోజుల సమావేశంలో వర్కింగ్ కమిటీ ప్రతిపాదనలకు అంతిమ స్వరూపం వస్తుందని భావించబడుతున్నది.

ఎ. ఐ సి సి లో చర్చ

ఆ సమావేశం ప్రధానంగా పార్టీని బలపరిచే చర్యల చర్చకు వినియోగించబడుతుందని భావించబడుతున్నది రాష్ట్ర కాంగ్రెసు శాసన సభా పార్టీలలో పెరుగుతున్న చీలికలు, కాంగ్రెసులో క్రమశిక్షణా రాహిత్యాలను గురించి ముఖ్యంగా పరిశీలించడం జరుగుతుంది క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు గైకొనాలనీ, పార్టీలో ప్రముఖులపై పనితీరు చర్యలు గైకొనడానికి వెనుదీయరాదనీ వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా అభిప్రాయపడింది

ఎ. ఐ సి సి సమావేశం సంస్థాగత వ్యవహారాలనేగాక ప్లానింగ్ కమీషన్ తయారుచేసిన మెమోరాండం దృష్ట్యా ద్వితీయ పంచవర్ష ప్రణాళికను మార్చే సమస్యనుకూడా పరిశీలిస్తుంది

మొదటి రెండు రోజులలో పార్టీ ప్రస్తుత పరిస్థితి, లోపాల నివారణకు వివిధ మార్గాలను గురించి సభ్యులు నిర్భయంగా స్వేచ్ఛగా తమ అభిప్రాయాల్ని వెలిబుచ్చడానికి వీలుగా చర్చలు రహస్యంగా జరుగుతాయి.

మే 12 వ తేదీన ఎ ఐ సి సి అనేక అనధికార తీర్మానాలను చేపడుతుంది ఈసారి ఎ ఐ సి సి సమావేశం ముందు అధికార తీర్మానమేదీ ఉండకపోవచ్చునని తెలుస్తున్నది. ఏదైనా అధికార తీర్మానం ప్రవేశపెడితే అది సంస్థాగత వ్యవహారాలకు సంబంధించి ఉంటుంది

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ మే 14 వ తేదీన ఢిల్లీలో తిరిగి సమావేశమై ఎ ఐ సి సి చర్చల దృష్ట్యా కాంగ్రెసు పునర్నిర్మాణానికి నిర్దిష్టమైన చర్యల్ని గైకొనాలనినిర్ణయించబడింది

నెహ్రూప్రకటన పరిశీలన

ఎ ఐ సి సి సమావేశం శాస్త్రీయంగా రిపైర్ జరపాలని నెహ్రూ తలబోయడానికి కారణమై ఆయన మనస్సును కలత పొందించిన వివిధ ముఖ్య సమస్యల్ని పరిశీలిస్తుంది నెహ్రూ తన పదవీ విరమణ వాంఛను ఉపసంహరించుకొన్నా నెహ్రూ పేర్కొన్న అంశాల విషయమై,కాంగ్రెస్ వాదులు బాగా ఆలోచించి, ఆత్మపరిశోధనచేసుకొనకుంటే పార్టీలోని లోపాల్ని తొలగించడం కష్టమని రాజకీయ పరిశీలకులంటున్నారు

కాంగ్రెసును బలపర్చడానికి తాను పంకల్పిస్తున్న వివిధ చర్యల్ని వివరించడం ద్వారా నెహ్రూ తన మనస్సును మరింత తేలిక పర్చుకొంటారని పరిశీలకులు భావిస్తున్నారు

అనధికార తీర్మానాలు

ఎ ఐ సి సి సమావేశంలో చర్చకు సుమారు 81 అనధికార తీర్మానాలున్నవి అందులో కాంగ్రెసు అధ్యక్షుడు చర్చకు 11 తీర్మానాల్ని స్వీకరించి మిగిలినవి సక్రమంగా లేవని పెర్కొన్నారు

అందు శ్రీమతి సుచేతాకృపలానీ, శ్రీ మహావీర త్యాగి, శ్రీ ఎస్ ఎన్. మిశ్రా ప్రభృత కాంగ్రెసు సోషలిస్టు ఫోరం సభ్యులు సమష్టిగా నోటీసు యిచ్చిన తీర్మానంపై ఉత్సాహవంతమైన చర్చ జరుగుతుందని ఆశించబడుతున్నది ఈ తీర్మానం కాంగ్రెసులో పెరిగి పోతున్న చీలికల్ని ఎ ఐ సి సి దృష్టికి తెచ్చి, ప్రస్తుత పరిస్థితిని బాగు పర్చడానికి తగు చర్యల్ని సూచించే ఉపసంఘాన్ని నియమించాలని ఎ ఐ సి సి ని అభ్యర్థిస్తున్నది

ఇతర తీర్మానాలు పార్టీకి, ప్రభుత్వానికి మధ్య ఎక్కువ సహకారం ఉండాలనీ ఇటీవలి సంస్థాగత ఎన్నికల దృష్ట్యా కాంగ్రెసు నియమావళిని పునః పరిశీలించాలనీ, మాజీ పాలకులకు ప్రివీ పర్సుల్ని తగ్గించాలనీ, నిరుద్యోగానికి సంబంధించినద్వితీయప్రణాళికను మార్చాలనీ, ప్రాంతీయ భాషలన్నిటికి దేవనాగరి లిపిని వాడాలనీ కోరుతున్నవి

వర్కింగ్ కమిటీ నేటి సమావేశములో పదవీ విరమణ చేయవలదనే కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ తీర్మానాన్ని ఆమోదించి పార్టీలో క్లిష్ట పరిస్థితులు తలెత్తకుండా నిరోధించిన నెహ్రూను సభ్యులు అభినందించారు నెహ్రూ పేర్కొన్న అంశాల్ని ఎ ఐ సి సి సమావేశంలోనూ, వర్కింగ్ కమిటీ తరువాత సమావేశంలోనూ చర్చించాలని నిర్ణయించబడింది

వర్కింగ్ కమిటీ సమావేశంలో సభ్యులుగాక ప్రత్యేకఆహ్వానితులుగా శ్రీ గులారీలాల్ నందా, డా॥ సయ్యద్ మహ్మద్, డా॥ కె ఎస్. కట్టూ, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలీహా, శ్రీ బల్వంత రాయ్ మెహతా ప్రభృతులు పాల్గొన్నారు (యు పి ఐ)

పత్రికా సంస్థల ప్రావిడెంటు ఫండు సౌకర్యాలు

న్యూఢిల్లీ, మే 5

1952 వ సంవత్సరపు ఉద్యోగుల ప్రావిడెంటు ఫండు పథకం క్రింద 19 వార్తా పత్రికా సంస్థలకు మినహాయింపు సౌకర్యం యివ్వబడిందని, కార్మిక శాఖ ఉపమంత్రి, శ్రీ అబీద్ అలీ రాజ్యసభలో మొన్న శ్రీ ఎమ్ ఎచ్ సామ్యూల్ ప్రశ్నకు జవాబిచ్చారు

వార్తాపత్రికాసంస్థల అధీనంలో ఉన్న పూర్వపు ప్రావిడెంటుఫండు నిల్వలన్నీ కేంద్ర ప్రావిడెంటు ఫండు కమీషనరుకు బదిలీ చేయబడ్డాయి అని ప్రశ్నించగా లేదని శ్రీ అబీద్ అలీ జవాబిచ్చారు

కుటుంబ నియంత్రణ కార్యక్రమం

కుటుంబ నియంత్రణ విధానాలవల్ల గర్భధారణ ఎంతవరకు నిరోధించబడుతుంది? ఈ విధానాలు ఎంతవరకు ప్రజాదరణ పాత్రమైనది అను విషయమై ఉత్తర ప్రదేశ్ ఐతేజా, లవార్ లవద్దను, పంజాబులోఖన్నా వద్దను, బొంబాయి రాష్ట్రంలో బొంబాయివద్దను, పశ్చిమ బెంగాలులో సింగురులోను, మైసూరు రాష్ట్రంలో రామనగరంలోను ప్రత్యేక పరిశీలనలు జరుపబడుతున్నాయని, ఆరోగ్య మంత్రి, శ్రీ డి పి కర్మార్కర్ లోకసభలో ఈవాళ శ్రీ ఘోషాల్ ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ సెనెట్ సమావేశం

హైదరాబాద్, మే 5

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ సెనెట్ అత్యవసర సమావేశం 15-5-1958న జరుగుతుంది సమావేశానికి హాజరయ్యే సభ్యులకు వసతి సౌకర్యాలు కొత్తసత్రములో ఏర్పాటు చేయవలసిందని తిరుపతి, తిరుమలదేవస్థానం అధికారులను కోరినామనీ వసతి సౌకర్యాలు తిరస్కరించేసుకోదలచిన సభ్యులు, తాము తిరుపతికి చేరే సమయం వగైరా వివరాలు సూపరింటెండెంట్, టి టి దేవస్థానముల కొత్త సత్రం, తిరుపతి అనే చిరునామాకు వెంటనే తెలియ జేయవలసిందని,విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు ప్రకటించారు

సిన్హా ఢీకొనగా నెహ్రూకు స్వల్పగాయాలు

న్యూఢిల్లీ, మే 5

ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హాను ఢీకొనడంవలన యిరువురికీనుదిటిపై స్వల్పగాయాలు తగిలినవి.

ప్రధానినెహ్రూ లాబీలనుండి తన గదికి వెడుతుండగా తనకు ఎదురుగా వస్తున్న శ్రీ సత్యనారాయణసిన్హాను ఢీకొన్నారు అందు ఒకరి నొకరు చూడలేదు నెహ్రూ వెంటనే వేంపైపడిపోయారు నెహ్రూను పార్లమెంటుహౌస్‌లోని ఆయన గదిలోచేర్చి వెంటనే వైద్య సహాయం కల్పించారు కొద్దిసేపటికి నెహ్రూ తేరుకొన్నారు

ఈసంఘటన పార్లమెంటు లాబీలలో సంచలనాన్ని కల్గించినది. చాలమంది లాబీలో కూర్చున్న సభ్యులు నెహ్రూ- సిన్హాలకు సహాయం చేయడానికివచ్చారు. (యు పి ఐ)

భద్రతాసంఘం నుండి కాశ్మీర్ సమస్య ఉపసంహరణ

సాధ్యపడే అంశంకాదని శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, మే 5

భద్రతా సంఘంనుండి కాశ్మీర్ సమస్యను ఉపసంహరించుకోడం యిప్పట్ల ఒక్క భారతదేశం చేతుల్లోని అంశం కాదని యీవేళ రాజ్యసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా ప్రధాని నెహ్రూ ప్రకటించారు

రాజ్యసభ కమ్యూనిస్టువర్గ నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త ప్రశ్నకు శ్రీ నెహ్రూ జవాబిస్తూ ఒకసారి భద్రతా సంఘానికి సమస్యను నివేదించిన తరువాత దాన్ని ఉపసంహరించుకోడంకన్నా దానికి మాత్రమే వశమైన విషయం కాదనీ అనేక పర్యాయాలు కాశ్మీర్ సమస్యపై భారత ప్రభుత్వాభిప్రాయ మేమిటో స్పష్టంగా భద్రతా సంఘం ముందు వివరించబడే ఉందనీ ఇక ఆ సమస్యను ఉపసంహరించడం జరిగే విషయంకాదనీ అన్నారు,

భద్రతాసంఘంలో కాశ్మీర్ సమస్య చర్చింపబడినప్పుడెల్ల భారత ప్రతినిధి వర్గం తన అభిప్రాయాలను ప్రకటిస్తూ వస్తున్నది కాని యికపై పాకిస్తాన్ దురాక్రమణ జరిపినట్లు చర్చకు గుర్తింపబడినప్పుడే ఇండియా చర్చలో పాల్గొంటుందని భద్రతా సంఘానికి తెలిపితే ముచ్చిదికదా అని శ్రీ భూపేష్ గుప్త సూచించారు దానికి నెహ్రూ జవాబిస్తూ చెప్పవలసిన విషయాలన్నీ యీవరకే చెప్పిఉన్నాం, ఇప్పుడు పరిస్థితిని స్పష్టపరచకుండా ఉంచే ఏ నినాదాల్నో ప్రతిపాదించడం మన ఉద్దేశం కాదన్నారు

కాశ్మీరుపై గ్రాహం నివేదికకు సంబంధించి కొన్ని రాజ్యాలు కొన్ని తీర్మానాలు తెస్తున్నవట నిజమేనా అని శ్రీగుప్త ప్రశ్నింపగా శ్రీ నెహ్రూ లేదని జవాబిచ్చారు

గ్రాహం నివేదికపై భారత ప్రభుత్వాభిప్రాయాన్ని గూర్చి ప్రస్తావిస్తూ యింతకు పూర్వం విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ భారత ప్రభుత్వాభిప్రాయ మేమిటో గ్రాహం నివేదికలోనే పేర్కొనబడిందనీ ఉన్నపరిస్థితి ఆధారంగా ఆ అంశాలు గ్రాహం వ్రాశారనీ వాటిని పరిగణించకపోతే శాంతి ప్రదంగా శాశ్వత పరిష్కారం లభించడం సాధ్యం కాదనీ అన్నారు ఇండియా శాంతినే వాంఛిస్తున్నదనీ యుద్ధ విరమణ రేఖను ఎల్లప్పుడూ ఇండియా పరిగణించి అనుసరిస్తూనే ఉన్నదనీ మళ్ళీ ఇండియా యుద్ధవిరమణరేఖను మన్నించగలదని ప్రకటన చేయాలంటే అంతకుమునుపు ఉల్లంఘించినట్లు అర్థం కాగలదనీ గ్రాహంతో భారత ప్రభుత్వం వాదించినట్లు శ్రీమతి మీనన్ వివరించారు ఇక పాకిస్తాన్ దళాలను ఉపసంహరించవలసినది పాకిస్తాన్ ప్రభుత్వమే జరిగిన దురాక్రమణ నుండి వైదొలగడానికి యీ ఉపసంహరణ జరిగి తీరాలని ఇండియా గ్రాహంకు చెల్లడించింది జమ్మూ - కాశ్మీర్ సరిహద్దు వెంబడి పాకిస్తాన్ ప్రాంతంలో సమితి సేనల్ని నిలుపడం విషయం డా॥ గ్రాహం ప్రస్తావించగా ఆ సంగతి పాకిస్తాన్ నిర్ణయించాల్సిందేనని ఇండియా తెలిపిందనీ విదేశ సైన్యాలున్ని విడియడం ఇండియాకు ఇష్టంలేదనీ కాని ఒప్పుకోడం ఒప్పుకోకపోవడం పాకిస్తాన్ ఇష్టమనీ చెప్పినట్లు శ్రీమతి మీనన్ అన్నారు.

ఉభయ దేశాల ప్రధానుల సమావేశానికి అవకాశం ఉండి దానివల్ల సౌభ్రాతృత్వం కలుగుతుందనుకొంటే ఎప్పుడయినా ఆ సమావేశానికి ఇండియా సుముఖమేనని కాని ఎవరో యీ సమావేశానికి అధ్యక్షత వహించడం వీలు లేని విషయమనీ కూడా ఇండియా డా॥ గ్రాహంకు తెలిసినట్లు రాజ్యసభలో శ్రీమతి మీనన్ అన్నారు.

ట్రేడ్ యూనియన్ రిజిస్టరు

హైదరాబాద్, మే 5

1926 సం ఇండియన్ ట్రేడ్ యూనియన్ల చట్టం క్రింద రిజిస్టర్డ్ కల్ డ్రెసింగ్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రిజిస్టరు చేయబడింది దీనికి శ్రీ అమోలక్ రావు అధ్యక్షుడుగాను, శ్రీ యం ఎ. రసూల్ ప్రధాన కార్యదర్శిగాను వున్నారు

ఏలేరు నదిపై డాం నిర్మాణం

సత్వరం పథకాన్ని అమలు జరపాలని కేంద్రానికి విజ్ఞప్తి

హైదరాబాద్, మే 5

ఆంధ్రప్రదేశ్ వరద నిరోధక బోర్డు నేటి ఉదయం నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ జె వి. నర్సింగరావు అధ్యక్షతలో సమావేశమై వరదల నిరోధానికిగాను మిగతా ప్రాజక్టులతో పాటు తూర్పు గోదావరి జిల్లాలోని ఏలేరు పథకాన్ని కూడ వెంటనే అమలు జరపాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సుచేయడానికినిర్ణయించినది

వరదల నిరోధానికిమరింతఖర్చుమీరి సాగుచేయడానికి ఏలేరునదిపై డాంను నిర్మించేందుకుఈపథకంసంకల్పిస్తున్నది

అంతకు ముందు శ్రీ వాడ్రేవు గోపాలకృష్ణ, ఎం ఎల్. ఏ ఇరిగేషన్ మంత్రిని కలుసుకొని ఈ పథకాన్ని చేపట్టి పిఠాపురం తాలూకాకు-ముఖ్యంగా గొల్లప్రోలు, కొత్తపల్లి ఫిర్కాలకు-వరద ప్రమాదంనుండి విముక్తిని కల్గించవలసిన ఆవశ్యకతను వివరించి చెప్పారు (యు పి ఐ)

మంత్రి శ్రీ జె. వి. ఢిల్లీ ప్రయాణం

కేంద్ర వరద నిరోధకబోర్డు సమావేశంలో పాల్గొనే నిమిత్తం

హైదరాబాద్, మే 5

నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ జె వి నర్సింగరావు మే 6వ తేదీ రాత్రి 7 50గంటలకు కర్నూలుకు బయలుదేరి వెడుతారు అక్కడ నుండాయన శంకేశల నంద్యాల, దివేమదిన్నె, బెలగల్లులో పర్యటించి మే 8వ తేదీ ఉదయం హైదరాబాద్ చేరుకొంటారు

తిరిగి అదేరోజు రాత్రి రైలులో న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్ళి మే 12వ తేదీన అక్కడ జరిగే కేంద్ర వరద నిరోధకబోర్డు సమావేశంలో పాల్గొని మే 15వ తేదీ ఉదయం హైదరాబాదుకు తిరిగి వస్తారు

ఒరిస్సా అసెంబ్లీలో ప్రభుత్వ విజయం

కాంగ్రెస్‌కు అనుకూలంగా 68 ప్రతికూలంగా 66 ఓట్లు: అనూప్‌సింగ్‌దేవ్ గైర్‌హాజరు

భువనేశ్వర్, మే 5

ఒరిస్సా శాసనసభలో నేడు అప్రోప్రియేషన్ బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో రెండు ఓట్ల మెజార్టీతో కాంగ్రెసు ప్రభుత్వం గెలుపొందినది. ప్రభుత్వ పక్షానికి 68 ఓట్లు, ప్రతిపక్షానికి 66 ఓట్లు వచ్చినవి. స్పీకర్ గాక సభలోని 136 గురు సభ్యులలో మాజీ ఉపమంత్రి శ్రీ అనూప్‌సింగ్‌దేవ్ మినహా మిగిలినవారంతా ఓటు చేశారు.

జార్ఖండ్ సభ్యులు ఐదుగురూ ప్రభుత్వాన్ని సమర్థించారు ప్రతిపక్షంలో గణతంత్ర పరిషత్తు 45, పి ఎస్ పి 11, కమ్యూనిస్టులు 8, లోహియా సోషలిస్టు 1, స్వతంత్రుడు ఒకరు ఉన్నారు

లోకసభ జోక్యం కలిగించుకోరాదని స్పీకర్ రూలింగ్

న్యూఢిల్లీ, మే 5 ఒరిస్సా రాష్ట్రములో ప్రభుత్వం కొనసాగుతున్నందున అక్కడి పరిస్థితిని లోకసభ చర్చించవలసిన అవసరంలేదనీ, ఒరిస్సా వ్యవహారాలలో పార్లమెంటు జోక్యం కలగ జేసుకొనదనీ లోకసభలో నేడు స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ పేర్కొన్నారు

ప్రశ్నోత్తరాలయిన వెంటనే సురేంద్రమహంతీ (గణతంత్ర పరిషత్) ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవదీస్తూ ఒరిస్సా వ్యవహారాలపై యితర సమాచారాన్ని హోంమంత్రి పార్లమెంటు ముందుంచాలనే స్పీకర్ సూచన విషయం ఏమైనదని ప్రశ్నించారు. ఆ విషయం ఏమైనా ఉంటే చెప్పవలసిందిగా స్పీకర్ హోంమంత్రిని కోరారు కొత్త విషయాలేవీ లేవని హోంమంత్రి అన్నారు

బాపుల సబ్సిడీ పథకం

ప్రభుత్వంచే రు. 17 లక్షల మంజూరి

హైదరాబాద్, మే 5

రాష్ట్రంలో 1958-59 సం లో 2293 బావులను త్రవ్వించుటకుగాను ప్రభుత్వం రు 17,20,000లు మంజూరు చేసింది

1957-58 సం లో బావుల త్రవ్వకానికై సబ్సిడీ అప్పుల మంజూరికి గల నిబంధనలే యీ పథకం క్రింద సబ్సిడీ అప్పుల మంజూరీ కొరకుకూడా యీ క్రింద పేర్కొనబడిన మినహాయింపులతో వర్తించగలవు

ఆ పథకం క్రింద సబ్సిడీ కొరకు దరఖాస్తులు 10-5-58 తేదీలోగా సంబంధించిన తాలూకా ఆఫీసరుకు గానీ లేక బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుకుగానీ చేరవలెను ఆ సమాలంలో వచ్చిన దరఖాస్తుల విషయమై అవసరమైన విచారణ త్వరగా జరిపి 31-5-58 వ తేదీలోగా సబ్సిడీ అప్పుల పంపకాన్ని పూర్తి చేయవలసి వుంటుంది ఇ సబ్సిడీ పాంధాలం లేక అప్పు మంజూరైన వ్యక్తి 1-6-59 తేదీలోగా బావినిర్మాణం పూర్తిచేయాల్సి వుంటుందని అతనికి తెలియజేయాలి ఈ ఏ పరిస్థితులలో కూడా 1-6-58 తేదీ తరువాత బావుల నిర్మాణానికి గడువు పొడిగించబడినదని దరఖాస్తుదారులకుస్పష్టముగా తెలియజేయాల్సి వుంటుంది ఉ సబ్సిడీ అప్పును సబ్సిడీగా మార్చే పద్ధతి 31-8-59 తేదీలోగా పూర్తి కావలెను

1958 59 సంనికి మంజూరైన 2293 బావులు రాష్ట్రంలోని జిల్లాలో యీ క్రిందివిధంగా పంపిణీ చేయబడినవి

జిల్లా	బావుల సంఖ్య
శ్రీకాకుళం	203
కృష్ణా	150
గుంటూరు	214
విశాఖపట్నం	193
చిత్తూరు	172
నెల్లూరు	172
అనంతపురం	129
కడప	107
కర్నూలు	140
తూ గోదావరి	48
ప గోదావరి	408
హైదరాబాద్	51
కరీంనగరు	110
మెదకు	55
నిజామాబాదు	59
వరంగలు	92
నల్గొండ	101
మహబూబ్ నగరం	109
ఖమ్మం	51
ఆదిలాబాద్	59

తుపాకి కాల్పుల అభ్యాసం

హైదరాబాద్, మే 5

ఈ క్రింద పేర్కొనబడిన ప్రాంతంలో భారత సైన్యానికి చెందిన 60 హెవీ రెజిమెంటు తుపాకీ కాల్పుల అభ్యాసం జరంభిస్తుంది కాల్పుల అభ్యాసం 22-5-58 తేదీ ఉదయం 8గం నుంచి సాయంత్రం 4గం వరకు జరుగుతుంది ఈసందర్భంలో అంకిరెడ్డిపల్లి అను గ్రామం మాత్రమే ఖాళీ కావలసి వుంటుంది కాల్పుల వేళలలో పరిహద్దు నవుండే గ్రామస్థులు ప్రమాద ప్రాంతంలోకి వచ్చుటకు అనుమతించబడరు గ్రామస్థులు మిలిటరీవారు ఉపయోగించే పరికరాల ముఖ్యంగా బ్లయిండ్ షెల్స్ జోలికి పోకూడదు ఎవరైనా అట్టి బ్లయిండ్ షెల్స్‌ను చూడడం తటస్థించినట్లయితే వెంటనే గ్రామాధికారికి ఆ విషయాన్ని తెలియజేయవలెను. ఆ విమ్మట ఆ షెల్స్‌ను నాశనం చేయుటకు గ్రామాధికారి ఆ విషయాన్ని సంబంధించిన పోలీసులకు, కలెక్టరు ఆఫీసుకు తెలుపవలసి వుంటుంది

తుపాకి కాల్పుల అభ్యాసం జరుగు ప్రాంతం-ఖాళీ కావలసిన గ్రామం-అంకిరెడ్డిపల్లి ప్రమాద ప్రాంతానికి అవతల ఖాళీ కానట్టి లేక కట్టుదిట్టం అవసరంలేని గ్రామాలు దిగువ పేర్కొనబడినవి అయితే యీ గ్రామాల ప్రజలుగానీ లేక పశువులుకానీ ప్రమాద ప్రాంతంలోపలికి వచ్చుటకు అనుమతి ఇవ్వబడదు

హైదరాబాదు జిల్లాలో-1 పామీర్‌పేట, 2 బాజాగూడ, 3 ఉప్పరపల్లి 4 బొమ్మిరాసపేట, 5 పొన్నల 6, ఆవ్రాసపల్లి, 7. ఉద్దెమర్రి, 8 యాకతూర, 9 కేశవగూడ, 10. కిన్ 11 యదగరపల్లి, 12 గండిసర్వంపల్లి, 13 ధర్మారం, 14 అంతాయపల్లి గ్రామాలు

నల్గొండజిల్లాలో 1 రామలింగాన్ రెడ్డిపల్లి, 2 రంగాపూరు, 3. సర్వతపూరు గ్రామాలు.

నాటో విదేశాంగమంత్రుల సమావేశం ప్రారంభం

డేనిష్ ప్రధాని హాన్సెన్ స్వాగతోపన్యాసం

కోపెన్‌హేగన్, మే 5

ఉత్తర అట్లాంటిక్ సంధి సమాఖ్య (నాటో) సభ్యదేశాల (మొత్తం 15) విదేశాంగ మంత్రుల సమావేశం యీ వేళ జి. ఎం. టి. 0900 లకు గెట్టెస్‌బర్గ్ భవనంలో ప్రారంభమైంది లక్సెంబర్గ్ ప్రధాని జోసెఫ్ బెచ్ సమావేశానికి అధ్యక్షత వహించాడు

ఈ సమావేశం మూడు దినాలు సాగుతుంది శుక్రవారంనుండి యీ చర్చలకు సన్నాహాలు జరిగాయి డేనిష్ ప్రధాని హాన్స్ క్రిస్టియన్ హాన్సెన్, నార్వే విదేశాంగ మంత్రి హాల్వర్డ్ లాంగేమధ్య చర్చలు జరిగాయి అలాగే బ్రిటిష్ విదేశాంగ కార్యదర్శి సెల్విన్ లాయిడ్, అమెరికా స్టేట్ సెక్రటరీ డల్లెస్‌లు శిఖరాగ్ర సమావేశాన్నిగూర్చి మాట్లాడుకున్నారు నాటో కార్యదర్శి పాల్ హెన్రీస్పాక్స్ విలేకరులతో ముచ్చటించాడు ఈ సమావేశాల ప్రారంభపికపై నేడు నాటో విదేశాంగ మంత్రుల చర్చలు ప్రారంభమయ్యాయి. ఒక్క ప్రారంభ సమావేశంతప్ప మిగిలిన చర్చలన్నీ రహస్యంగా జరుగుతాయి

నేడు ప్రారంభ సమావేశంలో డేనిష్ ప్రధాని- విదేశాంగ మంత్రి కూడా- హాన్స్‌క్రిస్టియన్ హాన్సెన్ స్వాగతోపన్యాసమిస్తూ ప్రస్తుతసమస్యలన్నింటి దృష్ట్యా నిరాశపడరాదనీ నాటోవల్ల పాశ్చాత్య రాజ్యాల్లో ఏర్పడిన సహకార సమైక్యతల్ని కొనసాగించాలనీ అన్నాడు పాశ్చాత్య రాజ్యాలతో పాశ్చాత్య రాజ్యాలు సంప్రదించడానికి ఎల్లప్పుడు సిద్ధంగానే ఉన్నాయనికూడా ఆతడు చెప్పిందాడు ప్రపంచంలో సుస్థిర శాంతినే తాము కాంక్షిస్తున్నామని ఆయన అన్నాడు ఏమైనా రక్షణ చర్యల విషయంలో వెనుకబడడం మంచిదికాదనికూడా ఆతడు పేర్కొన్నాడు

ఎగువ సభకు జూన్ 22 న ఎన్నికలు

పట్టభద్రులు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థల నియోజక వర్గాలనుండి

హైదరాబాద్, మే 5

ప్రతిపాదిత ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు పట్టభద్రులు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థల నియోజక వర్గాలనుండి జూన్ 22 వ తేదీన పోలింగ్ జరుగుతుంది

ఈ నియోజక వర్గాలనుండి ఎగువ సభకు పోటీ చేయదలచినవారు మే 16 లోగా నామినేషన్లను దాఖలు చేయాలి నామినేషన్ల పరిశీలన మే 19 న జరుగుతుంది, ఉపసంహరణకు ఆఖరిరోజు మే 22

కౌన్సిల్ లో ఉండే 90 మంది సభ్యులలో 31 మంది అసెంబ్లీనుండి, 31 మంది స్థానిక సంస్థలనుండి, 8 మంది ఉపాధ్యాయ నియోజక వర్గాల నుండి, 8 మంది పట్టభద్రుల నియోజక వర్గాలనుండి ఎన్నుకోబడుతారు 12 గురిని గవర్నర్ నామినేట్ చేస్తారు (యు.పి.ఐ.)

ఫ్రెంచి మంత్రివర్గ నిర్మాణ ప్రతిష్టంభన

మైనార్టీ ప్రభుత్వానికి సాధ్యమైనంతమెజార్టీ ఉండాలని రానీకోటి తాపత్రయం

ప్యారిస్, మే 5

ఫ్రాన్స్‌లో ఫెలిక్స్ గైలార్డు ప్రభుత్వం రాజీనామా యిచ్చి ఇప్పటికి 19 దినాలైనా తిరిగి ప్రభుత్వం ఏర్పడక క్లిష్టస్థితి కొనసాగుతున్న విషయం పాఠకులు తెలిసినదే

ఫ్రెంచి అధ్యక్షుడు రానీకోటి కాథలిక్ ఎం ఆర్ పి, రాడికల్ సోషలిస్టుపార్టీలు కొత్త ప్రభుత్వంలో చేరడానికి అంగీకారం తెలుపడం విషయమై నిన్న పూర్తిగా వేచిఉన్నాడు ప్రస్తుతం ఏ ప్రభుత్వంలోగాని ఫ్రెంచి సోషలిస్టు పార్టీ చేరడానికి నిరాకరించినందున ఏర్పడిన పరిస్థితిపై విచారించుకోడానికి రానీకోటి ఆ పక్షాలకు రేపటి వరకు సమయమిచ్చాడు, ఏదో ఒక చిన్న పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరచినా ఎం ఆర్ పి రాడికల్ సోషలిస్టుపార్టీల సహకారం లేనిదే సాధ్యం కాని పరిస్థితియే ఉంది. రానీకోటి కూడా ఫ్రాన్స్‌లో మైనారిటీ ప్రభుత్వం ఏర్పడినా ఆ మైనారిటీ అయినప్పటికి సాధ్యమైనంత పెద్ద పక్షంగా ఉండాలని ఆతురతతో ఉన్నాడని తెలుస్తున్నది

కోటీ ఎం ఆర్ పి నాయకుడు పీర్రీపెలిం విన్, రాడికల్స్ నాయకుడు ఎడ్వర్డు డాలాడీర్‌లత

ఉభయ నగరాలలో పడుపు వృత్తి

మే 5 తరువాతకూడ కొనసాగుతున్న వైనం

హైద్రాబాద్, మే 4

చట్టరీత్యా మే 1వ తేదీనుండి దేశమంతటా వ్యభిచారం నిషేధించబడినా హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాలలో మాత్రం ఆ చట్టం తెచ్చిన మార్పేమీ కనిపించడంలేదు

హైద్రాబాద్‌లో బహిరంగంగా జరిగే మెహందీ ప్రాంతంలోనూ రహస్యంగా జరిగే బంజారాహిల్సు మున్నగుచోట్ల, సికింద్రాబాద్‌లో లాలాగూడ మున్నగు ఆంగ్లో ఇండియన్లు, క్రిస్టియన్లుఉండే ప్రదేశాలలోనూ పడుపువృత్తి యథాతథంగా కొనసాగుతున్నది

ఈ విషయమై ఒక ఉన్నత పోలీసు అధికారిని ప్రశ్నించగా పడుపువృత్తిని నిషేధించడానికిగాను వారకాంతల నందరినీపట్టి రక్షణ గృహాలలో చేర్చవలసి ఉంటుందనీ, వారందరికీ సరిపోయే రక్షణ గృహాల్ని తెరవడానికి తగు మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించలేదనీ అన్నారు అనధికార సంస్థలు ముందుకువచ్చి ఈ బాధ్యతను స్వీకరించినప్పుడే ఈ సమస్య సత్వరపరిష్కారం సాధ్యమౌతుందన్నారు

వ్యభిచారాన్ని పూర్తిగా నిషేధించడం సాధ్యంకాదని ఒక శాసనసభ్యుడన్నాడు. మద్యపానాన్నే పూర్తిగా నిషేధించలేక పోయామనీ, పడుపు వృత్తి నిషేధం అంతకంటె క్లిష్టమైనదనీ ఆయనన్నారు. శాసనసభ సమావేశం అవుతున్న సమయంలో 'బంజారాహిల్సు' లోగోకర్లు శాసనసభ్యుల్ని వెంబడించడాన్ని ప్రస్తావించి పరిస్థితి యిలా ఉండగా రక్షణ గృహాలలో మాత్రం వ్యభిచారం నిరోధించబడుతుందనే నమ్మకం ఏ ముంటుందని ఆయనన్నారు. (మాంచి)

మొక్కజొన్న పంట

న్యూఢిల్లీ, మే 5

1957-58వ సంవత్సరంలో భారత దేశంలో 9,782,000 ఎకరాలలో మొక్కజొన్న పంటవేయగా 9,084,000 టన్నులు పండినదనీ, 1956-57వ సంవత్సరంలో 9,197,000 ఎకరాలలో 8,009,000 టన్నులు పండినదనీ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన ఎకనమిక్సు అండ్ స్టాటిస్టిక్సు డైరెక్టరు కార్యాలయం నేడొక పత్రికాప్రకటన చేసింది

ఆ ప్రకటనలో యింకా యిలా వుంది.

"ఆంధ్రప్రదేశ్, బొంబాయి, రాజస్థాన్‌లలో పంట ఉత్పత్తి పెరిగింది ఉత్తరప్రదేశ్, బీహారు, పంజాబు రాష్ట్రాలలో పంట ఉత్పత్తి తగ్గింది"

భారత ప్రభుత్వం
ఆహార, వ్యవసాయ మంత్రి వర్గము
ఎస్ టి I /29592/-58తిరిచిరాపూర్, కాండూర్, యాదగిరి వరంగల్ భువనగిరి, ఆలేరు మహబూబాబాదులలోని సెంట్రల్ స్టోరేజి గోడవున్నవద్దనున్న ఆహార ధాన్యాలు,పిండి, చక్కెర ఎరువులు ఇతరదినుసులుగన్నీట్వయిన్ లేళ్ళు నిడివిడిగా, తర్వాత నిర్ణయింపబడే తేదీ నుండి ఒక సంవత్సరంపాటు హాండి లింగు కొరకై లేదు, ట్రాన్స్‌పోర్టు కంట్రాక్టర్ల నియామకానికిగాను సీల్డు టెండర్లువంపుకోవచ్చును నగదుగా రూ 5 చొ॥ చెల్లించి (వాపసు రాదు)టెండరు ఫారాలు(ట్రాన్సు పరబుల్ కాపు)క్రిందివారినుండిపొంద 20-5-1958తేదీ సా॥ 4గం॥లోగా రీజినల్ డైరెక్టరు (ఫుడ్) పదరన్ రీజిన్ మంగళ విలాస్ 20, లక్ష్మీ అపార్ట్‌మెంట్సు 4 వారికివంపాలి. ఈ రుసుము చెల్లించినట్లు రసీదు కూడా టెండరు ఫారాలతో జతపరచి పంపాలి లేనిచో స్వీకరింపబడవు

DA-540 (7)

8 రోజులు మాత్రమే.

తా॥ నర్గిస్ - పద్మిని- బాలరాజ్ సహాని- పృథ్వీరాజ్.
కమల్ టాకీస్
హైద్రాబాదు.

విళంబి సం॥ వైశాఖ బ॥ తదియ ఉ 9 33 జ్యేష్ఠ వ 1-14
రా వ 8-58 మొ॥ 10-31 వరకు
(శాలివాహనశకము 16-2-1880)
1958 మే 6 మంగళవారము

కళనుగురించి

"కళను గురించి నాకు గలిగిన అభిప్రాయములు భయంకరమైనవి. యేది అందరకును ప్రియముగా నుండునో, ఏది జనులందరను ముగ్ధులను చేయుచుండునో అదియే శ్రేష్ఠ కళాకృతి. కాళిదాసు, టాగూరులకంటె వాల్మీకి మహోన్నత శ్రేణికిచెందిన కవి."

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280
1958 మే 6
మంగళవారము

కాశ్మీర్‌లో పాకిస్తాన్ విధ్వంసక చర్యలు

కాశ్మీరులో ప్రత్యక్షముగను, పరోక్షముగను పాకిస్తాన్ విధ్వంసక చర్యలను ప్రోత్సహించుచున్నదని చెప్పుటకు అనేక నిదర్శనాలుకలవు. నిజానికి విద్రోహకచర్యల పురికొల్పి, వానిని యేర్పాటుచేయుట తన నిర్ణీత విధానముగా పాకిస్తాన్ అనుసరించుచున్నది పాకిస్తాన్‌లో ప్రభుత్వాలు యెన్ని మారినప్పటికిని కాశ్మీరు విషయములో పాకిస్తాన్ అవలంబించుచున్న అక్రమ, అన్యాయధోరణిలో మార్పు కనుపించుటలేదు. ఈ మధ్య బాంబులను ప్రేల్చుట ద్వారా కొన్ని విధ్వంసక చర్యలు కాశ్మీరులో జరిగినవి. ఈ చర్య లన్నింటికిని పాకిస్తాన్ ప్రభుత్వ ప్రోత్సాహము, సహాయ, సహకారాలు కలవని చెప్పుటకు తగిన నిదర్శనాలు కనుపించినవి. ఈ నిదర్శనాలను పేర్కొనుచు, భద్రతామండలి అధ్యక్షునికి భారత ప్రతినిధి ఒక లేఖను వ్రాసియున్నారు. ఈ లేఖలో పాకిస్తాన్ వక్రధోరణిని చక్కగా చిత్రించియున్నారు.

భర్తలను తామేకొట్టి బజారులోపడి అల్లరిచేయు భార్యల వృత్తాంతములను పాకిస్తాన్ విధానము స్ఫురింప జేయుచున్నది. దురాక్రమణ గావించినది తానే యైనప్పటికిని భారత దేశ వ్యతిరేకముగా అసత్యఆరోపణలు గావించుచు, దుష్ప్రచారము జేయుచు, ప్రపంచములో భారత దేశమును అపకీర్తిపాలు గావించి అక్రమముగా కాశ్మీరును కబళించుటకు పాకిస్తాన్ ప్రయత్నించుచున్నది. ఈ ప్రయత్నాలనుగూర్చి భద్రతామండలి సమావేశాలలో శ్రీ కృష్ణమీనన్ సవివరముగా తెలిపియున్నారు ఈసారి భద్రతామండలి అధ్యక్షునికి భారత ప్రతినిధి వ్రాసిన లేఖలోగూడ యీ ప్రయత్నాలనుగూర్చి వివరణచేయుట జరిగినది. స్వయముగా తానే దురాక్రమణగావించినప్పటికిని, భారత దేశముమీద లేనిపోని నిందలను మోపుచు పాకిస్తాన్ కొన్ని రోజులక్రింద భద్రతామండలికి ఫిర్యాదుచేసియుండెను ఈ నిందలలో సత్యములేదనియు, ఇవన్నియును నిరాధారమైన ఆరోపణలనియు భారత ప్రభుత్వ ప్రతినిధి తన లేఖలో స్పష్టీకరించియున్నారు. రంగు అద్దాలతో కాశ్మీరు పరిస్థితిని పరిశీలించు మహాశయులు కొందరు కలరు. వారికి యీ పరిస్థితి తమ అద్దాల రంగులోనే కనపడినప్పటికిని వారు చూచినది యథార్థము మాత్రము కాదు. వాస్తవిక పరిస్థితిని సరిగా అర్థము చేసికొనుటకై యీ మహాశయులు ప్రయత్నించవలసి యుండును

కాశ్మీరులో పార్లమెంటరీ ప్రజాస్వామికవ్యవస్థకు అనుగుణమైన ప్రభుత్వముకలదు. పరోక్ష జన వోటింగు ప్రాతిపదికమీద యెన్నుకొనబడిన శాసనసభకు మంత్రివర్గము బాధ్యత వహించుచున్నది. గడచిన కొన్ని సంవత్సరాలలో కాశ్మీరు అన్ని రంగాలలో ప్రశంసనీయమైన అభివృద్ధి గాంచినది. విదేశ యాత్రికులు అధిక సంఖ్యలో కాశ్మీరును దర్శించి, అచ్చటి పరిస్థితులను స్వయముగా జూచుచున్నారు. కావున పాకిస్తాన్ దురుద్దేశాలతో చేయుచున్న దుష్ప్రచారము, రంగు అద్దాలు పెట్టుకొనిన మహాశయులపై యేమి ప్రభావము వేసినప్పటికిని ప్రపంచమునుమాత్రము మోసగించజాలదు. పాకిస్తాన్ దురాక్రమణ గావించిన కాశ్మీరుప్రాంతములో యే విధమైన ప్రజాస్వామిక వ్యవస్థయులేదు. అసలుపాకిస్తాన్‌లోనే యీ వ్యవస్థకు అవకాశము లేనప్పుడు, కాశ్మీరులోని దురాక్రమిత ప్రాంతములో ఇటువంటి అవకాశము కలిగించబడునని ఆశించుట భ్రమ. ఇప్పుడు కాశ్మీరు వ్యవహారానికి సంబంధించిన ప్రశ్న ఒక్కటే. కాశ్మీరులో పాకిస్తాన్ దురాక్రమణ ఉపసంహరింపబడవలెను. ఈ దురాక్రమణ ఉపసంహారణను చేయించవలసిన బాధ్యత భద్రతామండలిమీద కలదు.

భారతదేశంలో పాడిపరిశ్రమ అభివృద్ధి

కృషి

న్యూఢిల్లీ, మే 5

లండన్‌లో ప్రణాళిక క్రింద న్యూజిలాండు ప్రభుత్వ సహాయంతో నిర్వహించబడుతున్న పాడిపరిశ్రమ పథకాల అభ్యుదయాన్ని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎ పి జైన్ లోకసభలో డాక్టరు రామసుభాగ్ సింగ్ ప్రశ్నకు చెప్పిన సమాధానంలో వివరించారు

కైరాతిల్లా సహకార పాల ఉత్పత్తి బార్లసంఘానికి 1955లో న్యూజిలాండ్ ప్రభుత్వం 20,000 పౌనుల ఖరీదుచేసే యంత్ర పరికరాలను సమకూర్చినదనీ పాడి పరిశ్రమకు సంబంధించిన ఒక ఇంజనీరు సహాయంకూడ యివ్వబడినదనీ, బొంబాయి పాలసప్లయి పథకం క్రింద పైసంఘంవారు రోజుకు 800 మణుగుల పాలను సప్లయి చేస్తున్నారనీ, కలకత్తాలోని పాలసప్లయి పథకానికి 1956లో 4,200 పౌనుల విలువగల పరికరాలు సప్లయి చేయబడినవనీ ఆహారమంత్రి వివరించారు.

...—

శ్రీ గోజి మాణిక్యరావుగారు (లాల్లశింగవరం) భూదానము భూములను నల్లగొండ జిల్లాలో పంపకము చేసి హైద్రాబాదుకు వస్తూవుండగ నార్కట్‌పల్లి-హైద్రాబాదు మధ్యలో జీపునుండి వారి గొంగడిలో చుట్టబడిన పక్కబట్టలు క్రింద పడిపోయినవి అందులో భూదానపు మరియు స్వంత కాగితములుకలవు యీ బట్టలచుట్ట యెవరికైన దొరికిన ఎడల దయచేసి వారు భూదాన సమితి గాంధీభవన్ హైద్రాబాదుకు అందచేసిన యెడల, వారికి రాను పోను ఖర్చులు యివ్వబడును.

గాంధి స్మారకనిధి

గ్రామ సేవాకేంద్రముల స్థాపన

హైద్రాబాద్, మే 5

ఇప్పటివరకు గాంధి స్మారకనిధి పథకమున ఆంధ్రప్రదేశములో 17 గురు గ్రామసేవకులు వేరువేరు స్థలములలో పనిచేయుచున్నారు ఇటీవల ఢిల్లీలో జరిగిన గాంధి స్మారకనిధి ధర్మకర్తల సంఘము ఒక్కొక్క గ్రామసేవకుడు ఏదో ఒక స్థలములోనుండి పనిచేయుట వల్ల అంత ప్రయోజన ముండదనియు, ఇద్దరు ముగ్గురు గ్రామసేవకులతో-గ్రామ సేవాకేంద్రములను వివిధజిల్లాలలో స్థాపించి నడిపించుటవల్ల స్మారక నిధి ఉద్దేశములు ఎక్కువ లాభదాయకముగ అమలు జరుగుటకు వీలుండగలదని విశ్వసించినారు మన ఆంధ్ర ప్రదేశములో ఈ సంవత్సరమున పదిచోట్ల గ్రామ సేవా కేంద్రములు స్థాపించవలసి ఉన్నది అట్టి గ్రామ సేవాకేంద్రములు పెట్టుట కొరకు (1) పదియకరముల భూమి వ్యవసాయమునకు పనికి వచ్చునది (2) ధన రూపమునను, వస్తు రూపమునను ఇతర విధముల ప్రజల సహకారము లభించవలెను గ్రామ సేవా కేంద్రములలో గ్రామపునర్నిర్మాణమునకు అవసరమైన-గ్రామ పరిశ్రమలు మున్నగువని కొనసాగింపబడగలవు ప్రజలలో ఆత్మవిశ్వాసమును పెంపొందించుకొని సమగ్ర దేశాభివృద్ధికి కేంద్రములు పాటుపడగలవు

వివిధ జిల్లాలలోని నాయకులు,ప్రజా సేవకులు - గ్రామ పునర్నిర్మాణము (గాంధి వర్గము)లో నమ్మకమున్న పెద్దలు - తగిన సహకార మొసంగి-గ్రామ సేవాకేంద్రముల స్థాపనలో తోడ్పడ యన్. రామానంద్ గాంధి స్మారకనిధి సంచాలక్ ప్రార్థిస్తున్నారు

మధ్యదారిలో దోపిడి

హైద్రాబాద్, మే 5

దేవర యాంజాల నివాసియగు శ్రీ కమ్మరి బ్రహ్మయ్యగారు తమ బంధు మిత్రకుటుంబ సమేతముగా ది 28-4-58 రోజున సాయంకాలము హైద్రాబాద్ నుండి యాంజాలకు వెళ్లుచుండగా సుమారు8-45లకువారుగ్రామ సమీప ప్రాంతమునకు చేరిన ఆకస్మాత్తుగా కొందరు దొంగలు దారికి అడ్డం వచ్చి స్త్రీ పురుషులను కట్టెలతో బాది వారి సొమ్ములను అపహరించిరి దురంతము జరిగేటప్పుడు గొల్లుమని కేకలు పెట్టగా అట్టి శబ్దము గ్రామస్థులు వినిన తోడనే పరుగిడి దోపిడి జరిగిన స్థోటు కెళ్ళినలు ప్రాంతములు వెదకగా సుమారు 11 గంటలకు ఒక దొంగపట్టుపడెను మిగతావారు పారిపోయిరి పట్టుపడిన దొంగను ది 28-4-58 రోజున ఉదయం ప్రభుత్వ అధికారులకు ఒప్పగించినారు దెబ్బలు తగిలిన వారిలో ఇద్దరు అపాయస్థితిలో నున్నారు వివరములు విచారణలో ఉన్నది

నాందేడ్‌లోని తెలుగు మాధ్యమిక పాఠశాల

చతుర్థ వార్షికోత్సవం

నాందేడ్, మే 5

ఇచ్చటి ఆంధ్రులంతా కలిసి స్థాపించిన ఆంధ్రసమితికి అనుబంధంగా ఉన్న తెలుగు మాధ్యమిక పాఠశాల యొక్క చతుర్థ వార్షికోత్సవం ఇచ్చటి పాఠశాలా భవనంలో స్కూల్సు ఇన్‌స్పెక్టరు ఎం డి కాంకేకర్‌గారి అధ్యక్షతన జయప్రదంగా జరిగింది సమితి సెక్రటరీ జి యస్ శాస్త్రిగారు స్కూలు సెక్రెటరీ ఎ ఎం వాయుడుగార్లు వరుసగా సమితి,స్కూలు రిపోర్టులను చదివారు దానికి శ్రీ వేటూరి సుబ్బారావుగారు తెలుగు అనువాదాన్ని శ్రోతలకు వినిపించారు తర్వాత శ్రీ డి బంగార్రాజు, శ్రీ వి సుబ్బారావుగార్లు విద్య యొక్కగొప్పతనము వారిపిల్లలకు విద్యాబోధ చేయించడంలో తల్లిదండ్రుల బాధ్యతలను గూర్చి ఉపన్యసించారు అప్పుడు శ్రీ యన్ డి కాంకేకర్ గారు 4వ తరగతి విద్యార్థులు 85 శాతము 7వ తరగతి విద్యార్థులు 87న్నర శాతం కృతార్థులయినందుకు సంతోషాన్ని వెలిబుచ్చుతూ, ఈపాఠశాల స్వంత భవనానికి పురప్రముఖులంతా కూడా సహాయపడాలనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు

పైపుయంత్రాల ఉత్పత్తి పెంపుదల

న్యూఢిల్లీ, మే 5

ఇండియాలో పైపుయంత్రాల ఉత్పత్తి 1956 లో 13,420 నుంచి 1957లో 15,430కి పెరిగిందనీ, 1957-58లో సగటున ఒక్కొక్క పైపు యంత్రం నిర్మాణానికిగాను 25 లేక 32 రూపాయల విలువచేసే విదేశీ ఉక్కు దిగుమతి చేయబడిందనీ, పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్‌షా లోకసభలో శ్రీ యాజ్ఞిక్ ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు 1957 జూలై నుంచి పైపు యంత్రాల దిగుమతి పూర్తిగా నిషేధించబడిందని మంత్రి తెలియజేశారు

'నలదమయంతి' నాటక ప్రదర్శనం

అమెరికాలో చిల్డ్రన్సు థియేటర్ కృషి

న్యూయార్క్, మే 5

న్యూయార్క్ నగరంలో ఉన్న కింగ్-కోయిల్ చిల్డ్రన్స్ థియేటరు వారు (మహాభారత ఉపాఖ్యానమైన) నలదమయంతి (చిత్రనళీయం) నాటకాన్ని ప్రదర్శించారు

అబాలప్రదర్శనాన్ని ప్రేక్షకులూ, విమర్శకాగ్రేసరులూ వేనోళ్ల శ్లాఘించారు "అమెరికన్ స్వేచ్ఛా సంస్కృతినుంచి జనించిన అపూర్వ లలితకుసుమం లాగా ఆ నాటకాన్ని శాశ్వతంగా పదిల పరుద్దామనే ఉద్దేశంతో "ఫొటోగ్రాఫిక్ ఆర్టిస్టు థెల్మా ప్రెస్కాట్ దీనిని చలన చిత్రంగా రూపొందించారు.

ఈ చలనచిత్రాన్ని పెలిసిజను ద్వారా అమెరికాయందంతటా ప్రసారం చేశారు బ్రసెల్స్‌లో జరిగే ప్రపంచ వంత (వరల్డు ఫెయిర్)లో ప్రదర్శించే చలన చిత్రాలలో ఒకటిగా దీనిని ఎన్నుకొనటం ముదావహం. త్వరలో భారతదేశంలో కూడా ఈ చిత్రం ప్రదర్శింప బడనున్నది.

శాంతియోధుడు శ్రీ నెహ్రూ

ఇజ్వెస్టియా పత్రికలో సుప్రీం సోవియట్ యూనియన్ సభాధ్యక్షుని వ్యాసం

మాస్కో, మే 5

ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శాంతికి మహత్తర సేవ చేస్తున్నారని సోవియట్ దేశ సుప్రీం సోవియట్ యూనియన్ సభాధ్యక్షుడు శ్రీ పావెల్ లోబనోవ్ "ఇజ్వెస్టియా" పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ తెలియజేశారు 1955లో భారతపార్లమెంటరీ ప్రతినిధివర్గం సోవియట్ దేశాన్ని సందర్శించినందుకు బదులుగా ఇటీవల భారతదేశానికి వెళ్ళిన సోవియట్ పార్లమెంటరీ ప్రతినిధివర్గానికి ఆయన నాయకుడు

భారతదేశంలో సోవియట్ పార్లమెంటు సభ్యులు భారతీయ రాజకీయ నాయకులనూ, పార్లమెంటు సభ్యులనూ, పండితులనూ, రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూలనూ కలుసుకున్నారు

శ్రీ లోబనోవ్ తన వ్యాసంలో యిలావ్రాశారు "భారతపార్లమెంటు సభ్యులూ, భారతప్రజలూ సోవియట్ ప్రజలతో ఏకీభవిస్తూ, సోవియట్ దేశపు శాంతియుత కృషిని బలపరుస్తూండడం మాకెంతో సంతోషం కలిగించింది" సోవియట్ యూనియన్‌తోనూ, యితరశాంతికాముక దేశాలతోనూ కలిసి భారత దేశం శాంతి అంతర్జాతీయ సహకారాల విధానాన్ని పట్టు విడువకుండా అనుసరిస్తూంది, అంతర్జాతీయ ఉద్రిక్తతను సడలించడానికీ, కొత్త వినాశకర యుద్ధాన్ని అరికట్టడానికీ పాటుబడుతూ నాగరిక మానవజాతి మూల ప్రయోజనాలను పరిరక్షిస్తూంది

జాతీయార్థిక వ్యవస్థను దృఢతరం చేయడానికీ, పరిశ్రమలను నెలకొల్పడానికీ, వ్యవసాయాన్నీ, సంస్కృతిని పెంపొందించడానికీ భారత ప్రభుత్వం పాటుబడుతూంది

ఘన విజయం

సోవియటు ప్రతినిధివర్గ సభ్యులు భారతీయ పారిశ్రామిక సంస్థలను సందర్శించారు, అక్కడ ఉత్పత్తి పద్ధతులు ఉన్నత ప్రమాణాలలో వున్నాయి కాలకర్మాగారాలకూ నిర్మాణస్థలాలకూ అధునాతన యంత్రాలూ,యంత్రపరికరాలూ సమకూర్చబడ్డాయి కొత్త నిర్మాణ స్థలాలూ, పని చేస్తున్న ఫ్యాక్టరీలు, భారతజాతీయ కేడర్లకూ, నిపుణులకూ తగు శాస్త్రీయ సాంకేతిక శిక్షణయిచ్చేందుకై అద్భుతమైన విద్యాలయాలుగాకూడా వున్నాయి ఇది భారతదేశం సాధించిన ఘన విజయం వెనుకబాటుతనాన్ని తొలగించుకొని, దేశపు అపార సహజ సంపదలను వినియోగించుకోవాలనే వాంఛ భారతీయులలో చాల ప్రబలంగా వున్నది

దేశంలోని పరిశోధనా సంస్థలను సందర్శించడమూ, భారతీయ శాస్త్రజ్ఞులను కలుసుకుని చర్చించడమూ చేయడంవల్ల ప్రతినిధివర్గ సభ్యులకు భారతశాస్త్రజ్ఞులు భారత ప్రజల నెదుర్కొంటున్న మహత్తర లక్ష్యాల సాధనకు పాటుబడుతున్నారనే నమ్మకం కలిగింది. ఈరకమైనదీ ప్రతిభావంతులూ అయిన ప్రజలు సృష్టించిన సాంస్కృతిక విలువలు గౌరవప్రదంగా పరిగణించబడుతూ భద్రపరచబడుతున్నాయి, పెంపొందించబడుతున్నాయి అన్నారాయన ముగింపులో

— ..

చిక్కడపల్లిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి రథోత్సవం శుక్రవారం వైశాఖ బహుళ 6 మరియు ఆదివారం వైశాఖ బహుళఅష్టమి తేదీ 11-5-58న శృంగార డోలోత్సవం జరుగుతుంది

కలకత్తాలో నెల రోజుల్లో వెయ్యి కలరా మరణాలు

కలకత్తా, మే 5

కలకత్తా నగరంలో గత ఏప్రిల్ 5 న కలరా వ్యాధి ముమ్మరించినట్లు ప్రకటింపబడిన తర్వాత యిప్పటికి ఆ వ్యాధికి 950 మంది చనిపోయారు

ఏప్రిల్ 21 న 850 కేసులు అనుపత్రిలో చేర్పబడ్డాయి ఒక్కరోజున ఇన్ని కలరా కేసులుసంభవించడం గత 20 సంవత్సరాల చరిత్రలో ఎక్కడా లేని విషయం

కలకత్తా కార్పొరేషన్ నేకరించిన లెక్కల ప్రకారంగత 7 సంవత్సరాల్లో కలకత్తాలో 16082 మంది కలరావల్ల మరణించారు అని తెలుస్తున్నది, కలరా సోకినవారు 5085 మంది ఒక్క సంవత్సరంలో సంభవించినగరిష్ఠ మరణ సంఖ్య 4216, అది 1955 లో

ఈ యేడాది కలరా టీకాలు 15 లక్షల మందికి ఇవ్వబడ్డాయి మురికి పేటలలో గొట్టపు బావులద్వారా నీటి సప్లయికి కార్పొరేషన్ పూనుకొన్నది క్రుళ్ళిన చేపలు కూరగాయల అమ్మకాన్ని నిరోధించడానికి ప్రత్యేకంగా ఒక శాఖను కార్పొరేషన్ ఏర్పాటు చేసింది

.... .

తక్షణ అణ్వస్త్ర ప్రయోగ నిషేధం

అమెరికా శాస్త్రజ్ఞుల ఫెడరేషన్ విజ్ఞప్తి

వాషింగ్టన్, మే 5

అణ్వాయుధాల ప్రయోగాన్ని తక్షణమే నిలిపివేయవలసిందనీ నిరాయుధీకరణపై ఒప్పందం కుదిరేవరకూ యీ నిషేధాన్ని వాయిదా వేస్తే బాధ్యతా రహిత ప్రభుత్వాల చేతుల్లోకి అణ్వాయుధాలువెళ్ళి తద్వారా అణుయుద్ధ ప్రమాదం సంభవించడం కూడా కద్దుఅనీ అమెరికా శాస్త్రజ్ఞుల ఫెడరేషన్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది ఈ ఫెడరేషన్ ప్రకటనపై 2 వేల మంది శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు సంతకాలుంచారు

అందువల్ల ముందుగా అణ్వస్త్ర ప్రయోగాలు నిలిపివేయడంపై ఒప్పందానికి వచ్చి ఆ తర్వాత వాటి ఉత్పత్తిపై నిషేధానికి ప్రయత్నాలు చేయవచ్చునని యీ ఫెడరేషన్ సూచించింది ఇలా అనుసరిస్తేనే నిరాయుధీకరణ సాధ్యపడుతుందని కూడా యీ ప్రకటనలో పేర్కొనబడింది

దేశంలో పంచదార ధర పెరుగుతుందా?

ఎగుమతులవల్ల ఫలితం

న్యూఢిల్లీ, మే 5

దేశంలో పంచదార ధర బహుశా పెరిగితే పెరగవచ్చునని నేడు లోకసభలో ఆహారమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ సూచించారు

దేశంలో పంచదార ధరను పెరగకుండా చేయడానికి నివారణచర్యలు తీసుకుంటున్నారన్న శ్రీ యాజ్ఞిక్ ప్రశ్నకాయన జవాబిస్తూ పంచదారను విదేశాలకు ఎగుమతిచేస్తున్న ఫలితంగా దేశంలో ధర పెరగవచ్చునని కాని యీ విషయం ప్రభుత్వం పూర్తిగా ఆలోచిస్తున్నదనీ పూర్వాపరాలన్నింటినీ జాగ్రత్తగా ఆలోచించిన తరువాతనే ప్రభుత్వం నిర్ణయానికి వస్తుందనీ శ్రీ జైన్ చెప్పారు

ఆరకు లోయలో కాఫీతోటలు

ఇతర ఓషధుల పెంపకానికి గూడా ప్రభుత్వం పూనిక

హైద్రాబాద్, మే 5

ఆరకులోయలో కాఫీ, మిరియాలు, అనాస, సర్పి (రక్తపు పోటు, హృదయపు, పోటుకువాడేమూలిక)ని పండించుటకు ఆటవిక శాఖవారు పూనుకొన్నారు

ఆటవికశాఖ యొక్క ఈప్రయోగాత్మక కృషి విజయవంతం అయినచో రాష్ట్రపు ఇతర ప్రాంతములలో ఇతర మూలికలు ఓషధుల పెంపకమునకు తగు చర్యలు తీసుకొనబడ గలవు చింతలవల్లి మందమల్లె పాపికొండలయందు ఈ సందర్భంగా తగు కృషి జరుగు చున్నది

హిందీ తరగతుల ప్రారంభోత్సవము

పామర్రు, మే 5

హిందీ ప్రేమి మండలి యాధ్వర్యమున శ్రీ నేతాజీ విద్యాలయములో హిందీ తరగతుల ప్రారంభోత్సవము జరిగింది సభకు డాక్టరు శ్రీ అల్లపర్తి అన్నపూర్ణయ్యగారు అధ్యక్షత వహించారు శ్రీయుతులు కోగంటి దుర్గామల్లి కార్జునరావు, మారుతి గంగాధర శాస్త్రిగార్లు హిందీ భాషా ప్రాముఖ్యమును గురించి మాటలాడారు

రైసు మిల్లు పరిశ్రమ పట్ల ప్రభుత్వ దృక్పథం మారాలి

రాష్ట్ర ప్రభుత్వమునకు శ్రీ కె. రోశయ్య విజ్ఞప్తి

తెనాలి, మే 5

"రైసు మిల్లు పరిశ్రమ పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం, రెండూ ప్రస్తుతం ప్రదర్శిస్తూన్న దృక్పథం మారాలి లేనిచో రైస్ మిల్లు పరిశ్రమ సమూలంగా నాశనం కాగలదు, కనుక తక్షణమే ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వమైనా తన దృక్పథములను మార్చుకోవాలి" అని గుంటూరు జిల్లారైసుమిల్లర్సుఅసోసియేషన్ కార్యదర్శి, రాష్ట్ర అసోసియేషన్ కార్యాచరణ సంఘ సభ్యులుఅయిన శ్రీ కె రోశయ్య ప్రభుత్వమునకు ఒక విజ్ఞప్తి చేస్తూ యిలా వ్రాస్తున్నారు

ఇటీవల రాష్ట్రప్రభుత్వం ఆమ్మకం పన్ను చెల్లింపులో మిల్లర్లు పెద్ద మొత్తాలను ఎగవేస్తున్నారని ఆరోపించి, ఆ ఎగవేతలను అరికట్టేందుకు ఒక మార్గంగా మట్టరు పుస్తకములు ఆధారంగా టర్నోవరులు తయారు జేయ ప్రారంభించారు ఆచరణలో అది నిరర్థకమైన విధానం కాదని లెక్కకు మించిన పర్యాయాలు ప్రభుత్వమునకు విజ్ఞప్తులుచేసిచూచాం ప్రభుత్వం మామీద అలక్ష్యం చేస్తే స్థితిలో కన్పించలా గత్యంతరం లేక వ్యాపారమును ఆపుజేయ నిర్ణయించుకొన్నాం ఆ స్థితిలో నాటి ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సావధానంగా పరిశీలించి మట్టర్లు ఆధారంగా టర్నోవరులు తయారుజేయు విధానమును రద్దుపరచారు రద్దుపరచినట్లు వారు మాతో స్వయంగా సెలవిచ్చారు కాని తీరాచూస్తే ఆచటచట స్థానిక అధికారులు ఇంకను ఆ పద్ధతిలోనే టర్నోవరులు తయారుజేస్తూ పన్నులు కట్టవలసినదిగా ఒత్తిడిచేస్తున్నారు. ఈ స్థితిలో మిల్లర్లు ఏమిచేయాలి? మరల మిల్లులను మూసివేసుకోవలసిన స్థితి కల్పించటం ప్రభుత్వమునకు ధర్మంకాదు. మరల సమస్యను జటిలంజేయటం ఉచితంకాదు. మాలో అక్రమ వ్యాపారం జేయక్కడైనా వుంటే దానిని అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు మాకైమేమే తీసుకొంటున్నాం దానికిగాను ప్రత్యేకంగా కమిటీలు నేర్పరచుకొన్నాం పని ప్రారంభిస్తున్నాం తప్పక నిరోధించగలమనిమావిశ్వాసం

పోతే రైసు మిల్లు అభివృద్ధికి ప్రభుత్వం అనుమతించకుండా హల్లరు మిల్లులకు అనుమతిస్తున్నారు పల్లరు మిల్లులలో బియ్యం దిగుబడి హెచ్చుగా ఉంటుంది హల్లరు మిల్లుల్లో దిగుబడి తగ్గుతుంది దిగుబడి తగ్గే మిల్లుల కట్టుబడికి అనుమతిస్తూ దిగుబడి హెచ్చువచ్చే పల్లరు మిల్లుల కట్టుబడికిగాని పెంపుదలకుగాని అనుమతించకపోవటం విచారకరం. ప్రభుత్వం నిజంగా ఆంధ్రదేశంలో ముఖ్య పరిశ్రమయైన రైసు మిల్లు పరిశ్రమను చక్కదిద్దదలిస్తే వెంటనే దృక్పథమును మార్చి పరిస్థితులను సుకరంజేయ ప్రార్థన

అస్పృశ్యతానివారణసభ

హైదరాబాద్, మే 5

హైదరాబాద్ నగర దళిత జాతీయ సంఘవతుమున సుల్తాన్ బజార్ రాయల్ టాకీస్ వద్ద అస్పృశ్యతానివారణ కొరకై ఒక బహిరంగసభ ఇటీవల వి. రామస్వామి మున్సిపల్ కౌన్సిలర్ అధ్యక్షతన జరుపబడినది. నగర దళితజాతీయ సంఘ అధ్యక్షులు బి యం రాజా తమ ఉపన్యాసములో ప్రతిమనుష్యుడు శూద్రుడుగా జన్మించుతాడు తదుపరి తనతన కర్మలను బట్టి బ్రాహ్మణుడు మరియు అంఘూతునిగా మారవచ్చునని ఉపన్యసించారు తదుపరి శ్రీయుతులు పండిత్ కృష్ణస్వామి నాయుడుగారు ధర్మాపై అస్పృశ్యతానివారణ కొరకై హరికథ చెప్పారు. నగర దళిత జాతీయ సంఘకార్యదర్శి శ్రీ పి బాలాశాంగారు ప్రసంగించారు సెక్రెటరి ఎ. ఆర్. లింగమూర్తిగారు ధన్యవాదాలర్పించారు

సికింద్రాబాదు, సెకండ్

బజారులో ది 24-4-58 తేది నుండి, పతుముదినముల వరకు, లీడర్ వాస్తవ్యులు, శ్రీ డి. రంగనాథ్, బాలభాగవతార్ గారిచే, తులసీరామాయణము. హిందీలో తెలుగు వ్యాఖ్యానముతో, చెప్పనందర్శమున, ది 28-4-58 సోమవారం, శ్రీ సీతా కల్యాణమహోత్సవ మునకు, శ్రీ యర్రం లింగయ్య శ్రేష్ఠిగారి జేష్ఠ పుత్రుడు, శ్రీ యర్ర

బ్రాంచిలు:-
[1] పత్థర్‌ఘట్టి, [2] ఆబిడ్ సర్కిల్ దగ్గర.
[3] డబీర్‌పుర. [4] వరంగల్.
[5] విజయవాడ.

ఋతువు మరియు అన్ని వేళలయందు
మీ ఇష్టము వచ్చినవి ఎన్నుకొనండి.
సైజువారీ కట్ పీసులు
ఉలెన్ - నూలు - రయన్ నుండి
కోట్లు- ప్యాంట్లు- షేర్‌వాణి- బుష్‌షర్టుల కొరకు
ధరలు చాల సరసమైనవి.
ఆర్. పి. వర్మ
(A.A) పత్తర్‌గట్టి, హైదరాబాద్.

నేటిరాత్రి నేటిరాత్రి
పొన్నలూరి బ్రదర్స్ వారి
(భారత రాష్ట్రపతి "మెరిట్ సర్టిఫికెట్" పొందినవారు)
* శోభ * [తెలుగు]

తారాగణం: యన్.టి. రామారావు, అంజలీదేవి, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, ముక్కామల, హేమలత.
సాగర్‌టాకీస్ & చిత్ర టాకీస్
హైద్రాబాదు సికింద్రాబాదు
ఆటల సమయములు ఆటల సమయములు,
6-0, 9-30 గం॥ 6-15 9-45 గం॥
మరియు మార్కండేయ - వరంగల్.
(CIMA) పూర్ణ రిలీజ్.

సా॥ 2-30 గం॥ ప్రత్యేకమ్యాటినీలు
మంగ (6), బుధ (7) గురు (8) తేదీలలో
అలాఉద్దీన్ అద్భుతదీపం
(తెలుగు)
తా॥ అంజలి- నాగేశ్వరరావు- రేలంగి
దీపకమహల్- హైదరాబాద్
ఫోన్ 2697
(తగ్గింపు రేట్లతో)

ప సంద్రైన 12వ వారము
ఏ. వి. ఎం. వారి * భూకైలాస్ *
(తెలుగు)
తా॥ ఎన్. టి. రామారావు- నాగేశ్వరరావు- జమున-
అలంకార్ - సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు – 6-0 మరియు 9-30 గం॥
(Trupix) కర్నాటక్ విడుదల

రేడియో

హైద్రాబాద్

405 4 మీటర్లు (740 కిలోసై)

బుధవారం మే 7

ఉ॥ 6-50 సుప్రభాత్ (క), కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 ఎన్- సి-వి- జగన్నాథాచార్యులు (విజయవాడనుండి రిలే), 7-45 క-వా, 8-00ఆం-వా, 8-15హిం-వా, 8-30 కర్ణాటక సంగీత పాఠం, 8-45 కయూమ్‌హుస్సేన్ సారంగి 9-00 ప్రత్యేక సమాప్తి

మ॥ 12-30 నాతియా (క), 12-50 మ-వా, 1-00 కన్నడమున కార్యక్రమము 1-30 శాస్త్రీయ సంగీతము (క), 1-50 తె- వా, 2-00 సుగమ్ సంగీతము (క), 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీత్ (క), 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ 7-00 తె-వా, 7-15 గ్రామ సీమ 7-30 మహామంత్రులు రాత్రుడు ప్రసంగము (మద్రాస్ నుండి రిలే) 7-40 విరామ సంగీతము (క), 7-45 క్రీడారంగము (ఆంగ్లంలో) 7-55విరామ సంగీతము (క), 8-00 కీలుబొమ్మలు నాటిక (విజయవాడ నుండి రిలే) 8-30 ఢిల్లీనుండి రిలే 8-50 సుగమ్ సంగీత్ (క), 9-00 ఆం- వా, 9-15 ఉ-వా, 9-30 రి సరోజ 10-00 బొంబాయి నుండి రిలే 11-00 ప్రసార సమాప్తి

విజయవాడ

357 1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం (ఎ రి), 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తి రంజని (ఎ రి), 7-00 తెలుగున వార్తలు, 7-15 ఎన్ సి వి, జగన్నాథాచార్యులు, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 హిందీలో వార్తలు, 8-30 ప్రసార సమాప్తి

మ॥ 1-00 శాస్త్రీయ కార్యసంగీతం (క), 1-30 ఆకాశవాణి రికార్డులు, 1-40 హిందీలో వార్తలు, 1-50 తెలుగున వార్తలు, 2-00 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగున వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 మహామంత్రులు రాత్రుడు ప్రసంగము (మద్రాస్ నుండి రిలే), 7-40 ఫిల్మ్‌గీతాలు (క), 8-00 కీలుబొమ్మలు నాటిక రచన జి వి కృష్ణరావు, 8-30 ఢిల్లీనుండి రిలే, 8-50 విరామ సంగీతము (క), 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 ఎన్ సి వి. జగన్నాథాచార్యులు, 10-00 శృంగారం శేషాచార్యులు, 10-30 ప్రసార సమాప్తి

31వ ఆంధ్రదేశ గ్రంథాలయమహాసభలు

ఆహ్వాన సంఘం ఏర్పాటు

పొందూరు, మే 5

మొన్ననిక్కడ పంచాయితీ బోర్డు అధ్యక్షులు శ్రీ పాలిశెట్టి సూర్యంగారి అధ్యక్షతను గ్రంథాలయాల కార్యకర్తలు సమావేశమై శ్రీకాకుళంజిల్లా గ్రంథాలయ సంఘం వారి కోరిక ననుసరించి 31వ ఆంధ్ర దేశ గ్రంథాలయ మహాసభలను పొందూరులో జూన్ నెలలో జరిపించుటకు నిర్ణయిస్తూ తీర్మానించారు పొందూరు వాస్తవ్యులు మహాసభల సందర్భంలో వచ్చే అతిథులకు భోజన వసతులను, ఉచితంగా ఏర్పాటు చేయుటకు అంగీకరించినందున వారిని అభినందిస్తూ తీర్మానించారు ఈ దిగువ వారితో ఆహ్వానసంఘాన్ని యేర్పాటు చేస్తూ అవసరమునుబట్టి సభ్యులను చేర్చుకొనుటకు అధ్యక్ష, కార్యదర్శులకు అధికారమిస్తూ తీర్మానించారు

అధ్యక్షులు పాలిశెట్టి సూర్యం ఉపాధ్యక్షులు వి. నారాయణరావు, రామకృష్ణ-కార్యదర్శులు, వి అప్పారావు, వి పార్వతీశం సహాయ కార్యదర్శులు, మల్లికార్జునరావు, పి శివరామరాజు, వి వి రమణారావు, కోశాధికారి, పమ్మిన సూర్యం

వరకట్నం, పర్దా విధానాల నిర్మూలన

మార్వాడీలచే విస్తృత ఉద్యమం

హైద్రాబాద్, మే 5

మార్వాడీ వర్గంలో ప్రస్తుతము గల వరకట్నం, పర్దా విధానాలను తొలగించడానికి తీవ్రమైన ఉద్యమం ప్రారంభమౌతుందని అఖిల భారత మార్వాడీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ నందకిషోర్ జలాన్ నేడు విలేఖరుల గోష్ఠిలో అన్నారు

తిర్మలాయపాలెం గ్రామంలో ప్రణాళికా ప్రచారము

తిర్మలాయపాలెం, మే 5

తిర్మలాయపాలెం బ్లాకులో ప్రణాళికావారము పూర్తి బ్లాకు గ్రామాలలో ముఖ్యంగా తిర్మలాయపాలెం గ్రామంలో వైభవంగా జరుపబడినది గ్రామం పచ్చని తోరణములతో అలంకరింపబడెను ప్రభాత్ ఫేరీ తరువాత ఝుండావందనము జరుపబడెను గ్రామస్థులు మరియు బ్లాకు ఉద్యోగులు ప్రణాళికవారము యొక్క విశిష్టతను ప్రజలకు తెలియపరచిరి బండ్లనుపచ్చని తోరణములతో ప్రణాళికకు సంబంధించిన పోష్టర్లు లార్టుమరియు మేబురకము వ్యవసాయ పనిముట్లు, పశు వైద్యము పశు సంబంధించిన పరికరములతో, సంగీత వాద్యములతో ఊరేగించబడెను 1000 మంది గ్రామప్రజలు ప్రజలు,బాగుపడవలెనని అభివృద్ధి కార్యక్రమములలో పాల్గొనవలయునని విద్యనేర్చుకోవలయునని మంచిచిత్తనములు, ఎఱుపులు వాడవలయునని నినాదములు చేస్తూ ఈ ఊరేగింపులో పాల్గొనిరి ఈ వారము పూర్తిగా శ్రమదానములో గ్రామంలోని ఇరుకైన వీధులను గోడ ఆవరణము తీసివేసి వీధులను విశాలముగా చేయబడెను ఇప్పుడు గ్రామము విశాలమైన వీధులతో పూర్తిగా మారినట్లుకనపించుచున్నది గ్రామ రోడ్లను బాగుచేయడమైనది పొగరాని పొయ్యిలు సోకే తిపిట్లు ఎఱువు తయారి మున్నగునవి ప్రజలకు చూపించబడెను ఈ సందర్భములో గ్రామ అభ్యుదయకు ప్రజలు విరాళములు ఇచ్చి పని ప్రారంభించిరి. పాలుచిన్న పిల్లలకు పంచిపెట్టబడెను తుదిరోజున బహిరంగసభ ఏర్పాటుచేసి ప్రజలు తమ కృషి ద్వారా గ్రామాలు బాగుపరిచే విధానములు ఉపన్యాసముల ద్వారా తెలియ చేయబడెను బి డి ఓ గారి ధన్యవాదములతో వారము ముగించబడెను

లండన్ బస్సుడ్రైవర్లు కండక్టర్ల సమ్మె

వేతనాల హెచ్చింపుకై

దాదాపు 50 వేలమంది

లండన్ మే, 5

నిన్న మధ్యరాత్రినుండి లండన్‌లోని 50వేల మంది బస్ డ్రైవర్లు కండక్టర్లు సమ్మెకు దిగారు వీరు వేతనాల హెచ్చింపుమని కోరుతున్నారు ఈ బస్సులపై ఆధారపడిన లండన్ ప్రజ 250 వేలమంది తమ కార్యాలయాలకు పనులకు వెళ్లడానికి ఇతర మార్గాల వెతుక్కొన వలసి వస్తున్నది ఈ బస్సులకు గ్యాస్‌ను నింపే 3 వేల మంది పనివారు గ్యాస్‌ను నింపడానికి నిరాకరించడంతో సమ్మెదారులకు మరింతబలం చేకూరినది ఈసమ్మెవల్ల వారానికి 120 వేల పౌండ్ల నష్టం లండన్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్జిక్యూటివ్‌కు రాగలదు. ఈ ఆసరాను చూసుకొని రైల్వే ఉద్యోగులు కూడ సమ్మె చేస్తామని బెదరిస్తున్నారు

ఉపాధ్యాయుల జీవన వ్యయప్రమాణం

సమాచార సేకరణకు ప్రయత్నం

హైదరాబాద్, మే 5

ఉపాధ్యాయులకుటుంబ యూనిట్ ఖర్చు, ఆదాయము, జీవిత వ్యయ ప్రమాణముల వివరాలను సేకరించే నిమిత్తం ప్రభుత్వోపాధ్యాయుల యూనియన్ కార్యవర్గం మూడు ఉప సంఘాలను ఏర్పాటు చేసింది

ఈ ఉపసంఘాలు సేకరించే సమాచారంతో ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సంయుక్త సమితి ఒక మెమోరాండాన్ని తయారు చేసి ప్రభుత్వం నియమించిన పే కమిటీకి అందజేస్తుంది

ఈ సమాచార సేకరణలో హైదరాబాదు ఎకనమిక్స్ ఇన్‌స్టిట్యూట్ సహకారం స్వీకరింప బడగలదు

—...

పి శేషాద్రిగారి రాక

పామర్రు, మే 5

మాండలికపదాలను సేకరించుటకొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారిచే నియమింపబడిన శ్రీ పి శేషాద్రి శాస్త్రిగారు విచ్చేశారు గ్రొత్తపేట పాఠశాలలో శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావుగారి యధ్యక్షతను సభ జరిగింది పామర్రు రేంజి డిప్యూటీ సీనియర్ ఇనస్పెక్టరు శ్రీ వారణాసి సోమనాథశాస్త్రిగారు పదకోశప్రచురణము కొరకు ప్రభుత్వమువారు చేయుచున్న కృషిని ప్రశంసించారు శ్రీ శేషాద్రిశాస్త్రిగారు తాము సేకరించిన కొన్ని మాండలిక పదముల కర్థములను తెప్పి మాండలిక పదములను సామెతలను జానపద గేయములను సంపవలసినదని సభ్యులను కోరారు జనగణమన గేయముతో సభ ముగిసింది

మరో ఇరవై ఎన్. ఇ. ఎస్. బ్లాకులు మంజూరు

తెలంగాణలో 7, ఆంధ్రలో 11 ప్రాంతాల్లో

హైద్రాబాద్, మే 5

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1958-59 సంవత్సరానికి 18 చోట్ల జాతీయ విస్తరణ సర్వీసుబ్లాకుల్ని మంజూరుచేసింది వీటిలో 7 బ్లాకులు తెలంగాణ ప్రాంతములోను మిగిలినవి ఆంధ్ర ప్రాంతంలోను ఎన్నికయ్యాయి.

ఈ యేడు మంజూరయిన 18 ఎన్ ఇ, ఎస్ బ్లాకుల ప్రాంతాలు ఇవి

తెలంగాణలో పైంపా(ముధోల్) ముదుమూరు (బాన్సువాడ) వేములవాడ (సిరిసిల్ల), రామాయంపేట (మెదక్), కొడకండ్ల (జనగామ), చింతపల్లి (దేవరకొండ) ఉండవిల్లి (అలంపురం) ఆంధ్రలో భద్రగిరి (పార్వతీపురం) గాజులరేగ (విజయనగరం), కాళ్ళకేవు (కాకినాడ) పెదపాడు (ఏలూరు), మోటూరు (గుడివాడ), కాడికొండ (గుంటూరు) నాయుడుపేట (నెల్లూరు పేట) యడమరి (చిత్తూరు), చిన్నమండం (రాయచోటి), పుట్లూరు (తాడిపత్రి) బ్రాహ్మణకొట్కూరు (నందికొట్కూరు)

...—

భారత ప్రభుత్వ పాస్‌పోర్టుల విధానం

విదేశాలలో అప్రతిష్ఠాకరంగా ప్రవర్తించ రాదన్న దొక్కటే నిబంధన

న్యూఢిల్లీ, మే 5

విదేశ పర్యటనలకు వెళ్ళదలచుకున్నవారికి పాస్‌పోర్టులు ఇవ్వడంలో భారత ప్రభుత్వానికి ఏవిధమైన నిబంధనా రీతులులేవు కాని విదేశాలకు పోయి ఇండియాకు అపఖ్యాతి కారకంగా ప్రవర్తిస్తారనీ ప్రసంగిస్తారనీ తెలిసిన వారికి మాత్రం అనుమతి పత్రాలు ఇవ్వబడడం లేదుఅని నేడు ఒక ప్రశ్నకు రాజ్యసభలో నెహ్రూ జవాబిచ్చారు

శ్రీ ప్రసాదరావు పాస్‌పోర్టు లివ్వడంలో కమ్యూనిస్టుపార్టీకి ఇతర పార్టీలకు తారతమ్యం చూపుతున్నమాట నిజమేనా అని ప్రశ్నించగా నెహ్రూ పైజవాబిచ్చారు

ఇండియాకు అప్రతిష్ఠాకరంగా ప్రవర్తించే వారికే పాస్ పోర్టులు ఇత్తీబడవని నెహ్రూ ప్రకటించగా సభవారు హర్షం ప్రకటించారు అంతేగాని ఎవరిపట్ల ఏ పార్టీపట్ల ప్రత్యేక నిబంధనలు లేవు కమ్యూనిస్టు నాయకులు కూడా విదేశాలకు వెళుతున్నవారున్నారుకదా అని నెహ్రూ అన్నారు అప్రతిష్ఠాకరంగా ప్రవర్తించిన వారు తిరిగివచ్చిన తరువాత ఏమి చర్య తీసుకోబడుతున్నదని శ్రీజస్వంత సింగ్ ప్రశ్నించగా ప్రత్యేకంగా తీసుకొనే చర్య ఏమీ లేదని కాదు కూడదంటే ఆయనకు మరోసారి పాస్‌పోర్టు అభించదనీ నెహ్రూ అన్నారు

ప్రతిజిల్లాకేంద్రంలో పోలీసుకంట్రోల్ రూం

నిర్వహణకు రాష్ట్ర పోలీసుశాఖ నిర్ణయం

హైద్రాబాద్, మే 5

గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో నిర్వహింపబడుతున్న పోలీసు కంట్రోల్ రూం వద్ద తిప్పై ప్రతిజిల్లా కేంద్రంలో సూపోలీసు కంట్రోల్ రూములను నిర్వహించడానికి రాష్ట్ర పోలీసుశాఖ నిర్ణయించినట్లు తెలుస్తున్నది

అవసరం ఏర్పడిన ప్రాంతానికి వెంటనే పోలీసు సహాయం అందజేయడానికి వీలుగా తగు వైర్లెస్ సౌకర్యాలు గల సంచార యూనిట్ ప్రతి కంట్రోలు రూం అధీనంలోను ఉంచబడుతుంది

మొదట ఇలాంటి కంట్రోలు రూములను విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, వరంగల్లులలో ఏర్పాటుచేస్తారు (ఎ- ఎన్- ఎస్)

గ్రామదానం

నాగర్ కర్నూలు, మే 5

అనే కాన్‌పల్లి గ్రామము నాగర్ కర్నూలు తాలూకాలో గ్రామదానముగా లభించినది గ్రామము మొత్తము జనాభా 116 మంది కుటుంబములు 36 భూమి 400 ఎకరములు ఈ జిల్లాలో గ్రామదానముగాలభించిన గ్రామములలో యిది 5 వ గ్రామము శ్రీ పి మహేంద్రనాథ్ ఎం ఎల్ ఏ గారు శ్రీ జి వి సుబ్బారావుగార్ల కృషి ఫలితముగా యీ గ్రామము దానముగా లభించినది పండరీపురములో జరుగు సర్వోదయ సమ్మేళనములో మహబూబునగర్ జిల్లా కార్యకర్తలు 20 గ్రామములను గ్రామదానముగా ప్రకటించనున్నారు 200 మంది కార్యకర్తలు సమ్మేళనములో పాల్గొనన్నారు గ్రామదాన ప్రచారం విరివిగా సాగుచున్నది

ఇనుగుర్తి గ్రామ పంచాయతీ వార్షికోత్సవం

ఇనుగుర్తి, మే 5

వరంగల్లు జిల్లా ఇనుగుర్తి గ్రామ పంచాయతీ వార్షిక సభ ఇటీవల జరుపబడినది గ్రామ ప్రజలు దాదాపు 1000 మంది పాలుగొనినారు గ్రామ పంచాయతీ సరపంచ్ శ్రీ బద్దిరాజు గోపాలరావుగారు, పంచాయతీపఱ్ఱాన తయారుచేయబడిన, నివేదికను సభకు సమర్పించారు ఇట్టి నివేదికను పంచాయతీ కార్యదర్శి శ్రీ జి వెంకట్రాంనర్సయ్యగారు, ప్రజలకు చదివి వినిపించినారు మార్చి 31-1958 వరకు రూ 11911 5 నయాపైసలు ఆదాయము ముతీసినట్టును 3366-50 ఖర్చుపెట్టినట్టు పంచాయతీ నివేదిక చెప్పుచున్నది పంచాయతీ స్థాపన జరిగిన ఈ కొద్ది వ్యవధిలోనే, గ్రామములో వీధి లైట్లు వెలిగించటము మంచి నీటికై శాశ్వత బావి కట్టించడము, గ్రామ రోడ్లు మరమ్మతు చేయడము, కమ్యూనిటీ రేడియో స్థాపించడము మొదలగు కార్యక్రమాలు పంచాయతీవారు సాగించినారు వీటి అన్నిటికంటె ముఖ్యముగా 1957 ఏప్రిల్ నెలనుండి పంచాయతీ పఱ్ఱాన, వారసంత సాగించబడింది దిగ్విజయము గాన నడిపించబడుచున్నది. ఇట్టి వారసంతపైన పంచాయతీ ఖర్చులు పోను 1000 రూపాయిలు నికరమైన ఆదాయము వచ్చినది

గ్రామ పెద్దలు ఓ. మురళీధరరావు, డాక్టర్ నరసింహారావు, పాలకుర్తి యాదగిరి, శ్రీ రాంశంభయ్య గండు అయిలయ్య, సభకు సందేశాలు ఇస్తూ పంచాయతీ కార్యక్రమాలలో సహకారమిచ్చుటకు కోరినారు ప్రత్యేక ఆహ్వానముపై విచ్చేసిన పెద్దలు నల్ల పిచ్చయ్య సరుపంచు కేసముద్రం, యస్ శ్రీపతి సర్ పంచు నెల్లికుదురు, ముత్తినేని చంద్రయ్య సర్ పంచు కొరివిగారు మాట్లాడుతూ పంచాయతీ యొక్క విలువను తెలిపిరి సభకు అధ్యక్షతన మహబూబుఅలీగారు డివిజన్ ఇన్‌స్పెక్టర్‌గారు పంచాయతీ కార్యక్రమ నిర్వహణలో ప్రజలు సంపూర్ణ సహకారమివ్వాలి అని అభ్యర్థించారు తర్వాత పంచాయతీ సర్ పంచు ఓ. గోపాలరావుగారు ధన్యవాదాలు అర్పించారు

—

శ్రీ శివపంచాక్షరి మహా యజ్ఞము

నిజామాబాద్, మే 5

నిర్మల అంబయ్య శాస్త్రిగారిలా తెలుపుచున్నారు -

శ్రీ కంఠేశ్వర క్షేత్రమునందు హేవళంబినామసం॥మున ప్రారంభింపబడిన శతకోటి శివనామ సముల్లేఖన కార్యక్రమములో నిప్పటికి దశకోటి శివనామములు పూర్తియైనవి దశకోటి కొకమారు కోటి హోమాత్మకమగు శ్రీ శివపంచాక్షరి మహా యాగము జరుపబడవలసి యున్నది యీ మహా యాగము విశ్వావసునామ సం॥ రజ్యేష్ఠ శుద్ధపంచమి (28-5-58) ముక్తిక్షేత్రమగు హరిద్వార క్షేత్రమున ప్రారంభింపబడును లోక కల్యాణార్థమై జరుపబడు నీయాగములో చతుర్వేద పారాయణ, అష్టాదశ పురాణేతిహాస పఠనము, ప్రస్థానత్రయభాష్య ప్రవచనము లక్షబిల్వ లక్ష కుంకుమార్చనలు జరుగును ఈ యాగము కోటిహోమములుగలది కావున ధీరోదాత్తస్వభావులగు భక్తవర్యులు ఒక్కొక్కకుండమునకు సరిపడు ధనము 500రూ. లొసంగిన చో వారు స్వయముగా నైనను హోమము గావించి రుద్రయాగ ఫలమును పొందగలరు

—

వెనుకబడిన తరగతుల విద్యార్థి వసతిగృహం

భువనగిరి మే 5

వెనుకబడిన తరగతుల విద్యార్థి వసతిగృహ వార్షికోత్సవము 24-4-58 న శ్రీయుత పి శాలయ్యగారి అధ్యక్షతను జరిగినది

. ఆ సభలో శ్రీ గుండవరపు సత్యనారాయణగారు ప్రసంగించారు ప్రభుత్వము చేసెడి సహాయము అత్యల్పమనియు వెనుకబడిన వారిని, ఉన్నత కులజుల స్థాయిలోనికి తీసికొని వచ్చేందుకు ప్రభుత్వ సహాయమే కాక ఇతరుల సహాయ సహకారముల ఆవశ్యకత ఎంతయో గలదన్నారు తదుపరి శ్రీ కె వెంకటాచారిగారి వందనసమర్పణముతో సభముగిసినది ఈ సంవత్సరమునకు క్రింది కార్యవర్గమును ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు

పట్నం వెంకటనర్సయ్య అధ్యక్షులు, రాళ్లబండి రామస్వామి ఉపాధ్యక్షులు, దుగ్యాల రాములు కార్యదర్శి డి అంజయ్య సహాయ కార్యదర్శి యస్. నారాయణ కోశాధికారి.

నేటి రాత్రి నేటి రాత్రి
దోసి ఫిలిమ్స్ వారి
"చందన్"
(నృత్యములు టెక్నికలరులో చూడవలెను)

తా॥ నూతన్- కిషోర్‌కుమార్- మాలాసిన్హా- శ్యామ- ప్రాణ్- రణ్‌ధీర్- జానీవాకర్.
దర్శకత్వం యం. వి రామన్. సంగీతం. మదన్ మోహన్
ప్యాలెస్ హైద్రాబాద్. నేడు 8 ఆటలు, 8-0, 6-0, 9-30 గం॥
రాజేశ్వర్ సికింద్రాబాద్. నేడు 2 ఆటలు 6-0, 9-30 గం॥
ప్యాలెస్ యందు మాత్రము ఉ॥ 9-0 గం॥ నుండి 12 గం॥ సా॥ 5-0 గం॥ నుండి 8-0 గం॥ వరకు హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్,
త్వరలో – చంద్రకాంత్ రాయ్‌చూర్, మోహన్ బౌరంగాబాద్ రాజమహల్ జాల్నా
హిందుస్థాన్ పిక్చర్స్ (ప్రయివేట్ లిమిటెడ్) విడుదల

అద్భుతమైన 8 వ సంయుక్తవారము
బి. యన్. ప్రొడక్షన్స్ వారి
పెంపుడుకూతురు

దీపక్ మహల్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్
మరియు రాజరాజేశ్వరి వరంగల్.
[Cima] నవయుగ రిలీజ్.

శుక్రవారం 9-5-58న గొప్ప విడుదల
రెవికళ చిత్రా వారి
* రామాంజనేయ యుద్ధం *
(హిందీ)
తా॥ నిరుపరాయ్- మన్‌హర్ దేశాయ్- ప్రేమ్ నాథ్, దుర్గాఖోటే, శీలావాజ్.
డైరెక్షన్ & సంగీతము ఎస్ ఎన్ త్రిపాఠి
ఒకేపర్యాయము
రాయల్ హైద్రాబాద్ & అజంతా సికింద్రాబాద్
శ్రీ లక్ష్మి ఫిలిమ్స్ రిలీజ్
(Trupix)

జి. రఘునాథ్‌మల్ బ్యాంక్ లిమిటెడ్.

హైదరాబాద్-(ద)

టెలిఫోన్ నెం 4040-4041 & ప్రయాణపుశాఖ నెం 4653

హైదరాబాద్ పురాతన బ్యాంకింగ్ సంస్థ

అన్నివిధములైన బ్యాంకింగ్ సేవలు చేయుటకు సంసిద్ధులు

ఆకర్షకమైన వడ్డీతో

డిపాజిట్లను అంగీకరించెదరు

సేవింగ్స్ బ్యాంకింగ్ 2½% సంవత్సరమునకు

స్పెషల్ సేవింగ్స్ బ్యాంకింగ్ 2%

ఫిక్స్‌డ్ అండ్ కాల్ డిపాజిట్లకు దరియాప్తుమీద

ప్రత్యేక రేట్లు చెప్పబడును.

ప్రయాణపుశాఖ

ప్రపంచములో ఏభాగమునకైనను సముద్రము, విమానము, రైలు ప్రయాణములు ఏర్పాట్లు చేయబడును.

మా సేఫ్ డిపాజిట్ లాకర్లు

నగలు, దస్తావేజులు దాచుకొనుటకు సరసమైన రేట్లతో

(Saba) మంచి సౌకర్యము చేయబడును.

ఆబిడ్ రోడ్ లో మూసా బిల్డింగ్ వద్ద

2 వ బ్రహ్మాండమైన వేలం

చూచు తరుణము పోగొట్టుకొనవద్దు

1958 సం॥ మే 11 వ తేది (ఆదివారం)

ప్రఖ్యాతి చెందిన ఒక కలెక్టరు యొక్క అమూల్యమైన గొప్ప సెలెక్షన్, క్యూరియోస్, పాతతైనా దేశపు వస్తువులు చలువరాతి విగ్రహములు కంచు బొమ్మలుచెక్కు డుగ్లాసు వస్తువులు పలవలుకలదీపస్తంభములు ఇస్తంబాల్ ముక్కలు పింగాణి వస్తువులు కత్తులు మొదలగు సామాను ఇటలీదేశపు తివాచీలు. ఆగ్రాడర్జీలు పాత పర్స్యా దేశపు చేతివెయింటింగులు మరియు ఇంకా చాలఇతర అలంకారవస్తువులు ఇదిగాక భోజనాల పడకగది, మరియు ఆఫీసుకు పనికివచ్చు గృహోపకరణములు

వస్తువులను వివరించుటకన్న చూచుటమంచిది

తనఖ 9-5-58 & 10-5-58 తేదీలలో ఉ॥ 9-0 గం॥ నుండి రాత్రి 9-0 గం॥వరకు

జెమూసా & సన్సు

పబ్లిక్ & గవర్నమెంట్ అక్షనీర్స్

మూసాబిల్డింగ్ ఆబిడ్ రోడ్

ఫోన్ 4849

అందములోను, వింతలోను అతిక్రమించని చిత్రం.

జెమినివారి

'రాజ్ తిలక్'

(హిందీ)

అధిక ప్రేక్షకులను ఆకర్షించుచున్నది,

ప్రభాత్ & మినర్వా

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు. 6-15, 9-30 గం॥



మరియు తిరందాజ్ - గుల్బర్గా

రాజ్‌మహల్-జాల్నా.

BAHAR

13 వ సంయుక్తవారం

బసంత్ పిక్చర్స్

శ్రీరామభక్త హనుమాన్

(తెలుగు)

రహత్ మహల్ - ముషీరాబాద్.

రామాటాకీస్ - కొత్తగూడెం ప్రభాత్ - ఖమ్మం.

(Cima) (పూర్ణ రిలీజ్.)

విజయవంతమైన 19 వవారము

ఫిల్మిస్థాన్ వారి

'తుమ్‌సా నహీ దేఖ

తా॥ షమ్మికపూర్, అమితా, ప్రాణ్, బి. యం. వ్యాస్.

సంగీతం ఓ పి నాయర్.

దిల్‌షాద్- హైదరాబాద్.

నేడు 2 ఆటలు:- 6-30, 9-30 గం॥

(Cima) ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

Edited, Printed and Published by N. Narotham Reddi M A for the Golkonda Publication Ltd at the Golkonda Patrika Press, Hyderabad (A.P)

భారత సాంస్కృతిక సమైక్యతా ప్రచార ఆవశ్యకత

"నవభారతి" పత్రికా కార్యాలయాన్ని ప్రారంభిస్తూ శ్రీ బూర్గుల అభిభాషణ

విజయవాడ, మే 5

విజయవాడ మున్సిపల్ చైర్మన్ శ్రీ జంధ్యాల దక్షిణామూర్తి అధ్యక్షతన జరిగిన సభలో "నవ భారతి" కార్యాలయమునకు కేరళ గవర్నర్ డా॥ బూర్గుల రామకృష్ణరావు ప్రారంభోత్సవము జరిపారు

"నవభారతి" పత్రిక ప్రధానసంపాదకులు శ్రీ చదలవాడ పిచ్చయ్య అధ్యక్షులను ప్రారంభకులను వేదికపైకి ఆహ్వానించి పుష్పమాలాలంకృతులను గావించారు పత్రిక ఆశయాలను వివరిస్తూ శ్రీ పిచ్చయ్య "మనసనాతన భారత జాతీ యతా సంస్కృతులను కళాసాహిత్యములను ప్రజల దృష్టికి తెచ్చి సంప్రదాయకములైన నవ్యకళా సాహిత్యముల అభివృద్ధికి దోహదమిచ్చి జాతీయ, ఆర్థిక సామాజిక, రాజకీయ విజ్ఞానమును అందజేయుట ప్రధానలక్ష్యమనీ, ఈ యీ రంగములందు బహుముఖాలకృషి సలుపుతున్న పెద్దల సహాయ సానుభూతులు లభింపగలవని ఆశించుచున్నాననీ పేర్కొన్నారు

వందేమాతరంగీతంతో సభ ప్రారంభమైంది వేదమంత్ర పఠన సాగుతుండగా కేరళగవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు "నవభారతి" కార్యాలయానికి ప్రారంభోత్సవం జరిపారు పిమ్మట ఆయన ఇలా ప్రసంగించారు

ఈనాడు రాజకీయ రంగంలోను, సాహిత్యరంగములోను నూతన చైతన్యాన్ని కలిగించే పత్రిక అవసరం ఎంతైనా ఉన్నది పూర్వం శ్రీ వీరేశలింగంపంతులు, శ్రీ కాశీనాథునినాగేశ్వరరావు పంతులు పత్రికలు స్థాపించి దేశంలో ఉజ్వలమైన సాహితీ సేవ కావించారు సాహిత్యరంగంలో ఆంధ్రుల కృషి అపారమైనది నా చిన్నతనంలో అనేక ఉత్తమ పత్రికలు వెలువడడం నే నెరుగుదును కాని అనతి కాలంలోనే ఆగిపోవడం జరుగుచూ వచ్చింది ఇంతవిశాలమైన ఇంతటి సాహితీసంపద గలిగిన ఆంధ్రదేశంలో ఉత్తమ సాహిత్య పత్రికగా పేర్కొనదగినది ఒక్క "భారతి" మాత్రమే కొత్త రాష్ట్రాలు ఏర్పడిన తరువాత ఉత్తమ సాహిత్య పత్రికల అవసరం ఎంతైనా ఉన్నది. అన్ని రాష్ట్రాలూ ఆయాభాషల పురోభివృద్ధికి పత్రికలు వెలువరించవలసి ఉన్నది. భారత దేశంలో అన్ని రాష్ట్రాల వారూ సాహిత్య పత్రికల ద్వారా ఒకరి సంస్కృతిని మరొకరు అవగతం చేసుకొని జాతి సమైక్యతకు కృషిసల్పవలసిన అగత్యం ఈ నాడు ఎంతైనా ఉన్నది నే నిప్పుడు కేరళనుంచి వచ్చాను. ఆ రాష్ట్రంలో జనసంఖ్య 1 కోటి 30 లక్షలు 30 దిన పత్రికలు, 20 మాస పత్రికలు మళయాళంలో వెలువడుతున్నాయి 1 హిందీ వక్షపత్రిక, 2 హిందీ వార పత్రికలు కూడా ఉన్నాయి వీటితో పోల్చి చూస్తే మనం చాలా వెనుకబడి ఉన్నామని చెప్పవలసి ఉంటుంది. 30 మళయాళ దిన పత్రికల్లోనూ ముఖ్యమైనవి పురాతనమైనవి 15 ఒక్క మాతృభూమి అనే పత్రిక లక్షప్రతులు అమ్ముడుపోతున్నాయి మన ఆంధ్రలో 5 దిన పత్రికలు మాత్రమే ఉన్నాయి. ఆఖరుకు తమిళ, కన్నడ రాష్ట్రాలతో పోల్చిచూస్తేకూడామనం పత్రికా పరంగా చాలా వెనుకబడి ఉన్నట్లు స్పష్టమవుతుంది కనుక మన దేశంలో ఇలాంటి పత్రికలు ఇంకా అనేకం వెలువడాలి. అవి అచిరకాలంలోనే ఆగిపోకుండా చిరస్థాయిగా నిలిచేటట్లు అంకా సహకరించాలని కోరుతున్నాను. శ్రీ పిచ్చయ్య తమపత్రిక లక్ష్యాలను గురించి చెప్పారు, నా అభిప్రాయంతో రాజకీయాలను వదలేసి భారతీయ సాంస్కృతిక ఐక్యతను పత్రికద్వారా ప్రచారం చేయవలసిందని వారిని నేను కోరుకున్నాను ఇది అత్యవసరం ముఖ్యంగా మనకు రాష్ట్రంవచ్చిన తరువాత ఈ ఆవశ్యకత అధికమైంది కేవలం స్వభాషాభిమానంవల్ల ఇతర రాష్ట్రీయులకు ఇతర సంస్కృతులకు దెబ్బతగిలే ప్రమాదం ఉన్నది కనుక అన్యరాష్ట్రీ భాషలను ఆయా సంస్కృతులను మనం అవగతం చేసుకోడం, మన సాహితీ సంస్కృతులను వారికి అందచేయడం ఇందు రూపేణ మొత్తం భారతీయ సాంస్కృతిక ఐక్యతకు కృషి చేయడం చాలా అవసరం"

కవి సమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ 'నవభారతి' కార్యాలయాన్ని ప్రారంభించిన డా॥ బూర్గుల రామకృష్ణరావు ప్రాశస్త్యాన్ని పత్రికా సంపాదకులైన శ్రీ చదలవాడ పిచ్చయ్య విశిష్టతనుఅభినందిస్తూ ప్రసంగించారు

సభాధ్యక్షులు డా॥ జంధ్యాల దక్షిణామూర్తి పత్రిక అవసరాన్ని గురించి ప్రసంగించి అది చిరస్థాయిగా వర్ధిల్లాలని ఆశీస్సులొసంగారు సహాయ సంపాదకులు శ్రీ కె రాధాకృష్ణరెడ్డి వందనసమర్పణ చేశారు. (ఆ. వి)

పాఠ్యకమిటీలో ఉపాధ్యాయ ప్రతినిధి వర్గం చర్చలు

చర్చానరళిపట్ల ప్రభుత్వోపాధ్యాయ సంఘ కేంద్ర కార్యవర్గం సంతృప్తి

హైదరాబాద్ మే, 5

తెలంగాణా ప్రభుత్వోద్యోగుల కష్ట, నష్టురాలు విచారించడానికై ఏర్పడిన విచారణ కమిటీతో, ప్రభుత్వోపాధ్యాయ సంఘ ప్రతినిధి వర్గం గత శనివారంనాడు చర్చలు జరిపింది ప్రతినిధి వర్గానికి శ్రీ వి పి బాబువాచార్యులు నాయకత్వం వహించారు సుమారు రెండుగంటల దీర్ఘకాలం జరిగిన ఈ చర్చలు సుహృద్భావ పూరితమైన వాతావరణంతో జరిగినవనీ పాఠ్య కమిటీ సభ్యులే కాక విద్యాశాఖ కార్యదర్శి శ్రీ కె పి యల్. గ్విన్. డైరెక్టరు డా॥ రాంలాల్, సాధారణ పరిపాలన శాఖ ఉపకార్యదర్శి శ్రీ భారత్ చంద్ ఖన్నా కూడా ఈ చర్చలలో పాల్గొన్నారని తెలుస్తున్నది

ప్రమోషన్‌లు ఇవ్వడంలో ఆంధ్ర ప్రాంతంలో ఉన్న నిబంధనలను వర్తింపజేస్తే సుమారు 14 వేలమంది తెలంగాణా ఉపాధ్యాయులు ప్రమోషనుల కర్హులే కాకుండా పోతారని ప్రతినిధివర్గం విచారణ కమిటీకి వివరాలతో తెలియజేసింది ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని ఉపాధ్యాయుల జీతాల స్కేళ్లలో, ఉపాధ్యాయుల సంఖ్యలో చాలా తేడా ఉండడంవల్లనూ, వారివారి విద్యాయోగ్యతలను బట్టి రావలసిన గ్రేడ్లకంటే తక్కువ గ్రేడ్లలో పనిచేస్తూండడంవల్లనూ, ఉద్యోగాల విలీనీకరణలోనూ, సమష్టి సీనియారిటీలోనూ, ఉభయ ప్రాంతాల ఉపాధ్యాయులకూ అన్యాయం జరిగే అవకాశం ఉంది కాబట్టి హైదరాబాదు రాష్ట్రంలో తెలంగాణా, మరాట్వాడా, కర్ణాటక ప్రాంతాలలోవలె ఇప్పుడు కూడా ప్రాంతీయ సీనియారిటీ ఏర్పరిచి, ఒక నిర్ణీత కాలంవరకు తెలంగాణ ఉపాధ్యాయులను యథాతథంగా ఉంచవలసిందని ప్రతినిధివర్గం కోరింది

80-42నెంబర్ గ్రేడులో ఉపాధ్యాయుల నియామకాలను రద్దుచేసి పై గ్రేడులలోనికి మార్చవలసిందిగా హైదరాబాదు ప్రభుత్వం ఉత్తర్వులిచ్చి ఉన్నప్పటికీ ఆ గ్రేడులో నియామకాలు మళ్లీ చేస్తున్నారనీ ఈ నియామకాలు ఆపి, ఆ గ్రేడును పెద్ద గ్రేడుగా మార్చాలని ఉపాధ్యాయ ప్రతినిధులు కోరారు తెలంగాణా ప్రాంతంలో యోగ్యతలుగల ఉపాధ్యాయులు దొరకడంలేదనే నెపంతో ముల్కీ నిబంధనలు లక్ష్యంచేయక, ప్రాంతేతరులనునియమించడం అన్యాయమని, హైదరాబాదు రూల్సేవర్తింపజేస్తే హిందీ పండితులేకాని, మరే యోగ్యతగల ఉపాధ్యాయులుగాని లభించకపోరు ఉపాధ్యాయులకు శిక్షణ సౌకర్యములుకూడా ఎక్కువ కలుగజేయాలని ప్రతినిధి వర్గం కోరింది

సంవత్సరం 1, 1958 తేదీకి పూర్వం మూడేండ్లకన్న తక్కువ సర్వీసుగల కాంట్రాక్టు ఉపాధ్యాయులను ఆంధ్ర గ్రేడ్లలోనికి మార్చి, ఆనాటినుండి వారికి చెల్లింపబడిన ఎక్కువజీతం తిరిగి తీసుకోవాలన్న ఇటీవలి అకౌంటెంటు జనరల్ సర్క్యులర్‌పై ప్రతినిధివర్గం ఆక్షేపణ తెలియజేసింది. హైదరాబాదులో ఒక ఖాళీజాగాలో ఒక ఉపాధ్యాయుడు ఒక సంవత్సరం కంటె ఎక్కువకాలం సర్వీసులోఉంటే, శాశ్వత ఉద్యోగిగా పరిగణింపబడేవాడు రాష్ట్రీయ పునర్విభజనకు పూర్వం అట్టి ఉపాధ్యాయులనందరినీ "కన్ఫర్మ్" చేయవలసిందిగా విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసినా అప్పటి అధికారుల అలసత్వంవల్ల చాలా మంది కన్ఫర్మ్ చేయబడలేదు ఒక్క కరీంనగరంజిల్లాలోనే అటువంటి వారు సుమారు 300మంది ఉన్నారు అట్లే ఇతర జిల్లాలలో కూడా ఉన్నారు వీరందరు నష్టపడకూడదు ఏడాదికంటె తక్కువ సర్వీసున్నవారిని కూడా ఇంత కాలం పాటుచేసి, ఇప్పుడు స్కేలు తగ్గించడంలు, వేలు తిరిగి రాబట్టుకోవడం అన్యాయం కాగలదని ప్రతినిధి వర్గం నివేదించింది విచారణ కమిటీ సభ్యులంతా ప్రతినిధి వర్గంతో ఈ విషయంలో ఏకీభవించినట్లు ప్రతినిధి వర్గ సభ్యుడొకరు తెలిపారు

చర్చింపబడ్డ ఇతర విషయాలలో సంఘానికి జీతాలు చెల్లించడం, బకాయిలు చెల్లించడం రెండవ సంవత్సరం బేసిక్ శిక్షణ పొందుతున్నవారికి కరువు భత్యం చెల్లించడం, ప్రాంతీయ భాషా పరీక్షలలో కడతేరడానికి తేదీ పొడగించడం చేరిఉన్నవి. ప్రభుత్వానికి ఉపాధ్యాయ వర్గం సహకారం ఎప్పుడూ ఉండగలదని కూడా ప్రతినిధి వర్గం వివరించింది

ప్రభుత్వోపాధ్యాయ సంఘ కేంద్ర కార్యనిర్వాహక సమితి సమావేశం కూడా శనివారంనాడు జరిగినప్పుడు ప్రభుత్వంవారి రిటేరల్ నియమించిన వేతనాల పరిశీలకసంఘానికి ఉపాధ్యాయుల వేతనాల విషయం పరిశీలన జరుపడానికి అనువగునట్లుగా ఒక మెమొరాండం సమర్పించాలనీ హైదరాబాద్ ఇన్‌స్టిట్యూటు స్థాపించాలనీ విద్యా వ్యాసూడాలు దిగజారిపోవడానికి కారణాలనని నివేదిక ప్రకటించడానికొక కమిషన్‌ను నియమించాలనీ కార్యవర్గం నిర్ణయించింది. శ్రీ యుతులు అతావుర్‌రహమాన్, బ్యారిస్టర్ వేంకటేశ్వరకొండపి ఉపాధ్యాయసంఘ న్యాయనిపుణుల గౌరవ సలహాదారులుగా నియుక్తులయ్యారు. సంఘ కార్యదర్శి శ్రీ కె రామచంద్రారెడ్డి నివేదిక, లెక్కల వివరాలు సమర్పించారు

పాఠ్య కమిటీతో ఉపాధ్యాయ ప్రతినిధివర్గం జరిపిన చర్చలను గురించి యీ సమావేశంలో శ్రీ ఉరుపుటూరి రాఘవాచార్యులు నివేదించారు. కార్యవర్గం చర్చలు సంతృప్తికరంగా ఉన్నట్లు భావించినది కార్యవర్గం "పేకమిషన్"ను నియమించాలన్న తమకోరికను పునరుద్ఘాటించింది.

ఉపాధ్యాయుల వృత్తి యోగ్యత పెంచడానికి విద్యారంగంలో పరిశోధన, ప్రయోగాలు జరుపడానికి వివిధములైన విద్యాసాంస్కృతిక కార్యక్రమాలు, గ్రంథ ప్రచురణ నిర్వహించడానికి ఉద్దేశింపబడిన హైదరాబాదు విద్యాసంస్థ పథకం చిత్తు నియమావళి, కొన్ని మార్పులతో ప్రచురింపబడి సభ్యులకు పంపబడాలనీ, వారి అభిప్రాయాలు విరివిగా సేకరించిన తర్వాత అంతిమ నిర్ణయం చేయాలనీ కూడా నిశ్చయింపబడింది

విద్యాప్రమాణాల పతనహేతువులు సమగ్రంగా తెలిసికొని నివేదిక సమర్పించడానికొక కమిషన్‌ను నియమించాలనీ, ఆకమిషన్‌లో కార్యవర్గం ఆమోదించిన 9కుగు జాబితాలో నుండి ఎన్నుకోబడిన ముగ్గురు సభ్యులుండగలరు వారికి సహాయం చేయడానికొక కార్యవర్గి ఉంటాడు ఈ కమిషన్ మొదట ఒక ప్రశ్నావళి సిద్ధంచేసి దానికి సమాధానాలు వచ్చిన అనంతరం, అవసరమైతే జిల్లాలలో కూడా పర్యటనచేసి వాఙ్మూలాలు సేకరిస్తుంది చివరకు నివేదిక సిద్ధంచేసి ప్రకటింపబడుతుంది.

ఈ కార్యాలలో రాష్ట్రవిద్యాశాఖ యొక్కయు కేంద్ర ప్రభుత్వం యొక్కయు సహాయాన్ని వీలైనంతగా పొందాలని నిర్ణయింపబడినది. (ప్ర. వి)

జల్లెపల్లి గ్రామంలో గ్రామ నాయకుల శిక్షణ శిబిరము

తిర్మలాయపాలెం, మే 5

జల్లెపల్లిగ్రామముతిర్మలాయపాలెం మండలం ఖమ్మంజిల్లాలో 21-4-58 నుండి 25-4-58 వరకు గ్రామ నాయకుల శిక్షణశిబిరము వైభవంగా జరుపబడినది. గ్రామనాయకులు ఈ శిబిరమునకు 100 రూపాలు విరాళముగా ఇచ్చిరి

కార్మిక వార్తలు

ఫిబ్రవరిలో రెండు సమ్మెలు, 220 ప్రమాదాలు

హైదరాబాద్, మే 5

1958 ఫిబ్రవరి నెలలో రెండు సమ్మెలు జరిగినవి 2493 మంది కార్మికులు పాల్గొన్నారు 7344మంది మనుషులు ఒక రోజు చేయగలపని నష్టమైంది అంతకుముందు నెలలో జరిగిన 8 సమ్మెలలో 4956 మంది కార్మికులు పాల్గొనగా 15208 మంది ఒకరోజు చేయగలపని నష్టమైనది

రాష్ట్రంలోని రెండు జవుళి మిల్లులలో గైర్‌హాజరీ శాతం ఫిబ్రవరి నెలలో 16.7 అంతకుముందు నెలలో ఒక మిల్లులో గైర్‌హాజరీ శాతం 11.

ప్రమాదాలు - ఫిబ్రవరిలో జరిగిన ప్రమాదాల సంఖ్య 220, అందులో ఒకటి మరణకారకము 17 తీవ్రమైనవి 202 చిన్నవి అంతకుముందు నెలలో 157 ప్రమాదాలు జరిగినవి, ఒకటి మరణ కారకం, 17తీవ్రమైనవి, 139 స్వల్పమైనవి

ఈ నెలలో వివిధ కార్మిక శాఖల నిబంధనల క్రింద యిన్‌స్పెక్టర్లు 29051 యూనిట్లను తనిఖీచేశారు ఇందులో 743 యూనిట్లు ఫ్యాక్టరీల చట్టం క్రింద, 1144 వేతనాల చెల్లింపు చట్టం క్రింద, 294 కనీస వేతనాల చట్టం క్రింద, 20870పాములు, ఎస్టాబ్లిష్‌మెంట్ల చట్టం క్రింద తనిఖీ చేయబడినవి

మార్చి నెలలో 16 మరణకారక కేసులు 8 శాశ్వత కేసులు సందర్భంలో మొత్తం రు 27,793-49లు నష్టపరిహారం చెల్లించబడింది అంతకుముందు నెలలో 9మరణ కారక కేసులకుగాను చెల్లించిన నష్టపరిహారము మొత్తం రు 13,84-43 లు కార్మిక శాఖాధికారులకు ఫిబ్రవరి నెలలో 111 ఫిర్యాదులు చేరినవి అంతకుముందు నెలలో వచ్చిన ఫిర్యాదుల సంఖ్య 129. మార్చి నెలలో యిండ్లలోను, బయటనూ ఆడే క్రీడలలో పాల్గొన్న కార్మికుల గరిష్ఠ సంఖ్య 139

ఆజామాబాద్ కార్మిక సంక్షేమ కేంద్రంలో ఇంగ్లీషు, ఉర్దూ, తెలుగు, హిందీ భాషలలో 5 వ యోజన విద్యా తరగతులు నిర్వహించబడుతున్నవి.

నేతాజీ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

కొత్తగూడెం, మే 5

పైపాఠశాల ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా పాఠశాల చక్కగా అలంకరించబడి ప్రత్యేకముగా మీటింగ్ మరియు డ్రామా నిమిత్తము ఒకప్లేజి చేయబడినది ఉదయము 8 గంటలకు శ్రీ టి. నారాయణ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్‌స్కూల్సు పాల్వంచగారు జాతీయ పతాకమును ఎగురవేసిరి మధ్యాహ్నమువరకు ఆటలు మరియు యితర వివిధ పోటీలు జరుపబడెను సాయంకాలము 6 గంటలకు శ్రీటి సి రామచందాని ఛీఫ్ మెడికల్ ఆఫీసర్ సింగరేణి కాలరీస్ కంపెనీ వారి పిల్లలు పాఠశాలలో క్రొత్తగా చందాలద్వారాకొనబడిన రేడియోకు ప్రారంభోత్సవం చేసెను. బహిరంగ సమావేశమునకు శ్రీ యల్ ఆర్ శర్మ డిప్యూటీ జనరల్ మేనేజర్ సింగరేణి కాలరీస్ కంపెనీ కొత్తగూడెము గారు అధ్యక్షతవహించిరి శ్రీ ఎ అగయాచార్యులు ప్రధానోపాధ్యాయులు వార్షిక నివేదికలో పాఠశాల కార్యకలాపములు వివరించుచూ పాఠశాలలో మంచి నీటివసతి మరియు ఎలక్ట్రిసిటీ ఏర్పాటుకుగాను కంపెనీ మేనేజిమెంటు వారిని అభ్యర్థించిరి ముఖ్యముగా శ్రీ జాన్ టీచర్ చందాలు వసూలు చేయడములో ప్రధానపాత్ర వహించిరి శ్రీ అబ్దుల్ కరీం టీచర్ గారు ఉత్సవము ఏర్పాట్లలోను, శ్రీ బి కాంయ్యగారు ఆటలు నడపటములోను శ్రీయస్. సత్యనారాయణ, శ్రీ టి జనార్దన్ రావు, శ్రీ టి సత్యనారాయణ గార్లు నాటక ప్రదర్శనములో ప్రత్యేక శ్రద్ధవహించిరని తెలిపిరి చందాదారులందరికి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపిరి అనంతరము శ్రీ మతి టి సి రామచందానిగారు పిల్లలకు బహుమతులను పంచిరి. వారు పాఠశాల సహాయార్థము రు. 25/-లు చందాగా యిచ్చిరి శ్రీ యల్ ఆర్ శర్మ తమ అధ్యక్షోపన్యాసములో, పిల్లలువినయ విధేయతలతో వుండి ఉపాధ్యాయులు బోధించిన దానిని సక్రమముగా నేర్చుకొనవలెనని ఉద్బోధించిరి వారు పాఠశాలలోని నాటక కళాసమితిని ప్రారంభించుచూ, యీసమితి జయప్రదమగునట్లు ఆశించిరి

రాత్రి 9 గంటలకు "బాగుపడాలంటే" తెలుగు శ్రీ ఎం అగయాచారిగారిచే కూర్చబడిన నాటక ప్రదర్శనము జరిగెను "సరళ మరియు జేజి" విద్యార్థినుల భరతనాట్య ప్రదర్శనము శ్రీ ఇ రామచందర్ డ్యాన్సుమాస్టర్ గారి ఆధ్వర్యమున చక్కగా జరిగెను ——

పంచాయతీ సర్‌పంచ్‌ల సమావేశం

కోరట్ల, మే 5

కోరట్ల గ్రామంలో మెటుపల్లి తాలూకా పంచాయతీ సర్‌పంచుల సర్వసభ్య సమావేశం జరిగినది శ్రీ యం ఎ జబ్బార్ బి ఏ జిల్లా పంచాయతీ ఆఫీసర్ అధ్యక్షత వహించిరి క్రింద ఉదాహరింపబడిన కార్యవర్గం ఎన్నుకొనైనది

జి గోపాల్ మల్లేశం (నీరుకొండ) అధ్యక్షులు, జి వెంకట రాజేశ్వర్ రావు (యిబ్రాహీంపట్నం) కార్యదర్శి, రంగారావు (మల్లాపురం) ఉపాధ్యక్షులు, రాజగోపాల్ రావు (గోవిందారం) సహాయ కార్యదర్శి, లక్ష్మణ్ రావు (వెల్గుర్తి) కోశాధికారి

నమస్కారములు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశంకమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం 4941

హైదరాబాదు, మే 5

120 - కేజీలు. పల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	49-0-0	50-0-0
నెంబర్లు కొ॥	50-0-0	53-0-0
పాంబర్లు కొ॥	57-8-0	60-8-0
పాంబర్లు పా॥	64-0-0	70-0-0
సూకలు	28-0-0	33-0-0
వరంగల్ పాం॥పా॥	70-0-0	75-0-0
కందులు పెద్దవి	43-7-0	46-8-0
కందులు చిన్నవి	39-0-0	41-0-0
మినుములు	52-0-0	58-8-0
పెసలు		88-8-0
శెల్లం	35-0-0	37-8-0
పెసర్లు కొత్తవి	58-0-0	59-0-0
శెల్లకొన్నలు	33-0-0	35-0-0
పచ్చకొన్నలు	32-0-0	33-8-0
మిరపకాయలు	180-0-0	185-0-0
పసుపు	49-0-0	51-0-0
పుల్లిగడ్డ కొ॥	8-0-0	11-8-0
చింతపండుకొ॥	35-0-0	45-0-0
చింతపండుపా॥	20-0-0	21-0-0
నల్లవేరుపులు		34-0-0
తెల్లనువ్వులు	100-0-0	110-0-0
లోధన్ శక్కర	(సం॥13)	109-0-0
పెద్దకందిపప్పు	58-0-0	64-0-0
చిన్నకందిపప్పు	50-0-0	54-0-0
పెసరపప్పు	45-0-0	48-0-0
పెసరపప్పు	70-0-0	80-0-0
మినుపప్పు	70-0-0	78-0-0
లంకపిండి	48-0-0	49-8-0
అముదాలు		

12 కేజీల మణుగు

అల్లం	8-4-0	8-12-0
యెల్లిగడ్డ	4-0-0	7-8-0
పల్కు మూసె		18-0-0
అలుగడ్డలు		4-10-0

ఈ ప్రకారము యీరోజు అయిదు ధరలు వ్రాయించినాము. గిట్టినసరకులు పంపవచ్చును, తెప్పించు వచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం,

పిర్దంబర్ బజారు, ఫోన్ 4990

హైదరాబాద్, మే 5

బంగారం	113-0-0
ఆభరణాలు	113-4-0
వరహాలు	72-0-0
వెండి తు 100 కి	197-0-0
వెండి తు కి,	2-0-0

శ్రీ హెచ్.హెచ్. హేమచందర్ రావు కరీంనగరం డివిజన్ పంచాయత్ ఇన్‌స్పెక్టర్ గారిచే పంచాయతీ శిక్షణ తరగతులు నిర్వహింపబడినవి

సెంట్రల్ రైల్వే

నోటీసు

న్యూఢిల్లీ- మద్రాసు ట్రైన్లకు మధ్య చార్జీకి రెండు పార్లు నడిచే 21 డౌన్/ 22 అప్ రిలక్సు ఎక్సుప్రెస్‌లో మూడో తరగతి ఎయిర్ కండిషన్ లేని పెట్టెలు కూడ ఉంటాయని ప్రజలకు యిందుమూలంగా తెలియజేయబడుతున్నది

నె 84/ఎన్నికలు.

రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయము

బన్సీలాల్‌పేట కాన్‌స్టిట్యూయన్సి నె II

150 నెహ్రూనగర్, సికింద్రాబాద్.

తేది. 3-5-1958.

ప్రకటన

1955 సం॥ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ యొక్క 29 సెక్షన్ ప్రకారము ఇవ్వబడిన అధికారము వల్లనూ, మరియు సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గారిచే ముందుగా ఇవ్వబడిన అనుమతివల్లనూ యస్ యమ్ మూర్తుజా, రిటర్నింగ్ ఆఫీసర్, అయిన నేను సికిందరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ యొక్క బన్సీలాల్‌పేట కాన్‌స్టిట్యూయన్సి నె. 11 కు చెందిన బై ఎలెక్షన్ సందర్భమున పోలింగ్ స్టేషనుల లిస్టు మరియు పోలింగ్ ఏరియాల వివరములు ఈ క్రింది విధముగా ప్రకటించడమైనది

కాన్‌స్టిట్యూయన్సి నెం	కాన్‌స్టిట్యూయన్సి పేరు	కాన్‌స్టిట్యూయన్సి విశాలము	పేరమును తెలియచేసెడు పోలింగ్ స్టేషన్ నెం	పోలింగ్ స్టేషన్ స్థానము	పోలింగ్ ఏరియా	వోటర్ల సంఖ్య	కాన్‌స్టిట్యూయన్సిలో మొత్తము వోటర్ల సంఖ్య
11	బన్సీలాల్ పేట (యస్. పి)	వార్డు నె 6 లోపల బ్లాకు నె 3, 4, 5&7	యస్ పి 1	గవర్నమెంట్ ప్రాథమిక పాఠశాల న్యూ బోయిగూడ	వార్డు నె 6 రు యొక్క బ్లాక్ నె 3.	1046	
			యస్ పి 2	మితపానపు సంఘపు భవనములు న్యూబోయిగూడ	1 నుండి 839 వరకు వోటర్లు వార్డు నె 6 రు యొక్క బ్లాక్ నె 4	782	
			యస్ పి 3	" "	నె 870 నుండి 1631 వరకు వోటర్లు నె 6 వార్డు నె 4 బ్లాక్.	774	6,614
			యస్ పి. 4	ఇస్లామియా బాలికల పాఠశాల న్యూబోయిగూడ	1 నుండి 1111 వరకు వోటర్లు, నె 4 బ్లాక్ నె 6 వార్డు	1066	
			యస్. పి 5	" "	నె 1112 నుండి 2257 వరకు వోటర్లు నె 5 బ్లాక్ నె 6 వార్డు	953	
			యస్ పి 6	పిల్లల సంక్షేమ కేంద్రము బన్సీలాల్ పేట.	నె 1 నుండి 998 వరకు వోటర్లు నె. 7 బ్లాక్ నె 6 వార్డు	956	
			యస్. పి 7.	పిల్లల సంక్షేమ కేంద్రము, బన్సీలాల్ పేట ప్రక్కఉన్న ఖాళీస్థలం	నె 999 నుండి 2038 వరకు వోటర్లు, నె 7 బ్లాక్ నె 6 వార్డు	1057	

సం॥ యస్. యమ్. మూర్తుజా

రిటర్నింగ్ ఆఫీసర్.